**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:284 | శుక్రవారం మే 16 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఏపీలో 19 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం..

### 35 వేల ఉద్యోగ అవకాశాలు



అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఆరు ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు.

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ ఎస్ఐపీబీ సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి.రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

టూరిజం సెక్టార్‌లో హెూటళ్లు, గదుల కొరత ఉందన్న ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున హెూటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హెూటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని వెల్లడించారు.

> **చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం..**
> **రూ.33వేల కోట్ల పెట్టుబడులపై చర్చ**
> సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం కొనసాగుతోంది.
> 2లో

- రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగంగా సాగుతోంది.
- కూటమి ప్రభుత్వం యొక్క విధానాల వల్ల దేశ, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి.
- ఇప్పటివరకు 6 ఎస్ఐపీబీ సమావేశాలలో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు.
- ఈ పెట్టుబడుల ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
- ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిని డాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షిస్తారు.
- 6వ ఎస్ఐపీబీ సమావేశంలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

## అందుకే కులగణనకు ప్రధాని మోదీ అంగీకారం: రాహుల్ గాంధీ

**దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు.**



దర్భంగా: దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

మిగతాది 2లో

## ఏపీటీఎస్ సేవలు మరింత విస్తృతం: మన్నవ మోహనకృష్ణ



రాష్ట్ర ప్రభుత్వం ఐటీ అభివృద్ధికి తీసుకొస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

2లో

## 'ముందెళ్లి క్షమాపణ చెప్పండి': కర్నల్ సోఫియాపై మంత్రి వ్యాఖ్యలపై సుప్రీం సీరియస్



2లో




# సరస్వతీనది పుష్కరస్నానమాచరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

- ప్రతిరోజూ సాయంత్రం సరస్వతి ఘాట్‌లో సరస్వతి నవరత్న మాల హారతి ఉంటుంది.
- కళా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.
- భక్తుల బస కోసం తాత్కాలిక టెంట్ సిటీ నిర్మించారు.
- పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది.
- తాగునీరు, పారిశుద్ధ్యం, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేశారు.

కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు సరస్వతీనది పుష్కరస్నానమాచరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు.

గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదలయ్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. పేజి 2లో

# సంపాదకీయం

## అందాల పోటీలు అనేక సవాళ్లు



హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలు, అధికారుల్లో అత్యుత్సాహాన్ని, ఆలోచనాపరుల్లో కొంత కలవరాన్ని కలిగిస్తున్నాయి. ఈ పోటీలకు పెద్ద ఖర్చు పెట్టడం లేదనీ, పైగా దీని ద్వారా తెలంగాణాలో టూరిజం పెరుగుతుందని ప్రభుత్వం అంటోంది. డబ్బు తక్కువైన రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులని ఆహ్వానించటానికి పడే తంటాల్లో ఇదీ ఒకటని అర్థం చేసుకుందాం అనుకున్నా, అంతకుమించి గత ప్రభుత్వం చేయలేనిది తామేదో కొత్తది చేసి, తామెంత గొప్ప వాళ్ళమో నిరూపించుకోవాలన్న కోరికే ఇక్కడ ఎక్కువ కనిపిస్తోంది. మిస్ వరల్డ్ నిర్వాహకులు దీనివల్ల ఆడవాళ్ళలో 'స్ఫూర్తి' పెరుగుతుందని ప్రకటించారు. కానీ, ఈ కార్యక్రమం ప్రధానంగా మగవాళ్ళలోనే ఎక్కువ స్ఫూర్తిని నింపుతోందని మీడియా రిపోర్టులు చూస్తే తెలుస్తుంది.

దక్షిణాది రాష్ట్రాల్లో మానవ అభివృద్ధి సూచికలో, ముఖ్యంగా చదువు, ఆరోగ్యంలో వెనకబడి, అన్ని రకాల హింసనీ ఎక్కువగా ఎదుర్కొంటున్న సాధారణ తెలంగాణ మహిళలకి, రాజకీయాలు, ఉద్యోగాలు, పరిశ్రమల్లో వాటా లేనట్లే ఈ ప్రపంచ సుందరి పోటీలని టీవీలలో చూడటం తప్ప ఏమీ దొరకదు. వాళ్ళకేమీ సౌందర్య పిపాస తక్కువ లేదు. ఉన్నంతలో మంచిగా తయారవుతారు. చీరల రంగులు, జాకెట్ల డిజైన్లు, మ్యాచింగ్ నగల విషయంలో అన్ని సమూహాల స్త్రీలకీ, తమ స్థోమతని బట్టి కావాల్సినంత ఆసక్తి ఉంది. అదే లేకుంటే ఇన్ని రకాల దుకాణాలు, ఇంస్టాగ్రామ్ అకౌంట్లు, గల్లీ చివర మగ్గం వర్క్ షాపులు పెరిగేవి కాదు. ఈ గల్లీ ఫ్యాషన్ ప్రపంచంలో భర్తలు, మగవాళ్ల కంటే, తోటి ఆడవాళ్ళ ప్రశంసలే ప్రధానం.

తెలుగు సినిమాలు ఆడవాళ్లకి ఉండాల్సిన ప్రధాన గుణం అందం అనీ, వాళ్ళు కేవలం మగవాళ్ళ కోసమే అందంగా తయారవుతారనీ దశాబ్దాలుగా అందర్నీ నమ్మించటానికి ప్రయత్నిస్తున్నాయి. 20వ శతాబ్దం మధ్యలో చదువులు, ఉద్యోగాల కోసం పరదా నుంచి బయటకొచ్చిన ఆధిపత్య కుల స్త్రీలకి ఆధునిక సంస్కృతి తొడిగిన కొత్త పరదాల్లో ఒకటి అందం. చీర, దాన్నుండి కనీ కనిపించకుండా అతి సన్నటి నడుము, పెద్ద జడ, బొట్టు ఉండే స్త్రీ శరీర రూపాన్ని తెలుగు సౌందర్యానికి ప్రతీకగా చేసిన బాపు బొమ్మ కొన్ని తరాల ఊహల్ని నిర్దేశించింది. ఓల్గా రాజకీయ కథలు, స్త్రీవాద కవిత్వం స్త్రీల జీవితాలని ఇటువంటి ఊహలు ఎంత బలంగా నియంత్రిస్తాయో వివరంగా విశ్లేషించినప్పటికీ, వాటి ప్రభావం చదువుకుని ఆలోచించే ప్రజలకే పరిమితమైంది. తెలుగు సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు, కొద్ది మినహాయింపులతో, స్త్రీలు = అందం అనే మూసలోనే బందీగా ఉండిపోయాయి. హీరోయిన్ల శరీర కొలతల గురించి బహిరంగంగా మాట్లాడటం, 'మిల్క్ బ్యూటీ', 'అందాలు ఆరబోయటం', 'నడిచొచ్చిన అందం' అంటూ వర్ణించటం ఇప్పటికీ తెలుగు సినిమా పరిశ్రమ రోజువారీ పదజాలంతో భాగం.

ఇలా ఆడవాళ్ళని అందమైన శరీరాలుగా మాత్రమే చూసే భావన 1990లో జరిగిన ప్రపంచీకరణ తర్వాత వస్తు ప్రధాన సంస్కృతిలో బాగా ఊపందుకుంది. 1990 లలోనే సుస్మితా సేన్, ఐశ్వర్యరాయ్ ప్రపంచ సుందరీమణులు అయ్యారు. గత ఇరవయ్యేళ్ళల్లో వస్తువుల ఉత్పత్తితో పాటు వాటిని అమ్ముకోవటానికి స్త్రీల అందం ఒక ప్రధాన వనరుగా మారింది. ఈ సంస్కృతిలో అందమనే భావన కూడా రూపాంతరం చెందింది. అప్పటి వరకూ పుట్టుకతో వచ్చిన శరీర సౌందర్యం కొంతమంది ఆడవాళ్ళకి పెళ్లి కోసం పనికొచ్చేది. అందాన్ని ఆడవాళ్ళందరికీ తప్పకుండా ఉండాల్సిన గుణాల్లో ఒకటిగా మార్చింది మార్కెట్. అందానికి ఒక కొత్త మూసని తయారు చేసింది. శరీరంపై ఒక్క వెంట్రుక లేకుండా, గీసిన కనుబొమలు, నల్లటి జుట్టు, సన్న ముక్కు, తెల్లటి చర్మం, ఎర్రని పెదవులు కలిగి ఉండటం దీనిలో భాగం. అత్యధిక శాతం భారతీయ స్త్రీలు దీనిలో ఇమడరు. చక్కగా కనిపించాలనే వారి సహజమైన కోరికని మార్కెట్ సంస్కృతి వాళ్ళ బలహీనతగా రూపుదిద్దింది. మా ఉత్పత్తులు వాడితే మీరు అందంగా తయారవుతారు అంటూ ఊదరగొట్టింది. అంతే కాదు, అందంగా ఉంటేనే సంతోషం, ఉద్యోగం, కెరీర్ అన్నీ సాధ్యమవుతాయనే సరికొత్త సక్సెస్ నమూనాని సమాజంలో ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో అందాల పోటీలు ప్రపంచ స్థాయి నుండి సాధారణ కాలేజీ ఫెస్టివల్‌లో భాగంగా మారితేబీ చర్మ సౌందర్య ఉత్పత్తులు, మేకప్ సామాగ్రి అనేకమంది విద్యార్థులు, ఉద్యోగినుల నెలవారీ సామాన్లలో భాగమయ్యాయి. తెల్ల జుట్టు ఉండే ఆడవాళ్లు సినిమాలు, సీరియళ్లలోనే కాదు, నిజ జీవితంలో కూడా కనిపించటం మానేశారు. మార్కెట్ సంస్కృతిని తీవ్రంగా విమర్శించే వాళ్ళు కూడా దీని నుంచి బయట పడలేనంత లోతుగా ఈ సౌందర్య భావజాల ప్రభావం వ్యాపించింది. ఈ నిర్దేశిత సౌందర్య నమూనా నుండి పక్కకి జరిగితే చాలు, దాన్నొక జీవిత వైఫల్యంగా చూడటం మొదలైంది.

అయితే, సౌందర్య భావజాలం కేవలం శరీరం బయట ఆగిపోదు, లోపలికి ఇంకుతుంది. అది ఆడవాళ్ల ఆంతరంగిక చూపులో భాగంగా మారి, వాళ్ళు తమని తాము అంచనా వేసుకునే తీరునీ, ఆత్మవిశ్వాసాన్నీ ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభావం టీనేజీ అమ్మాయిలు, యువతులలో తీవ్రంగా కనిపిస్తుంది. ఈ సౌందర్య మూసల్లో ఇమడటానికి అమ్మాయిలు తిండి మానెయ్యటంతో వారిలో అనేక శారీరక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఇంటర్నెట్ పుణ్యమాని నగరాలకి పరిమితమైన ఈ రుగ్మతలు అన్ని చోట్లకీ పాకాయి. ముప్పై ఏళ్ల ప్రపంచీకరణ తర్వాత, బ్యూటీ పార్లర్లు ప్రతి గల్లీలో పుట్టుకొచ్చి, అనేకమంది యువతుల జీవితాల్లో సౌందర్య ఉత్పత్తులు భాగమైపోయి, అందం పరిశ్రమగా మారిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ పోటీలని నిర్వహించి కొత్తగా ఏం సాధించాలని అనుకుంటోంది? దీనితో పాటు ఒక సమాజంగా మనం ఇప్పుడు వేరే ప్రశ్నలు కూడా అడగాలి. ఫ్యాషన్ పరిశ్రమలోకి వెళ్లే ఆడవాళ్ళని మినహాయిస్తే, ఈ అందం నమూనాలలో ఇమడలేని అత్యధిక శాతం అమ్మాయిల మానసిక సంఘర్షణ గురించి మన వ్యవస్థలో అసలేమైనా అవగాహన ఉందా? ప్రభుత్వం గానీ, ఇతర విద్యా సంస్థలు గానీ దీని గురించి అధ్యయనాలు చేశాయా? చదువు, ఉద్యోగాలతో వచ్చే ఆత్మవిశ్వాసాన్ని ఈ సౌందర్య నమూనాలు ఏ విధంగా దెబ్బతీస్తున్నాయి?

ఈ విమర్శ మార్కెట్ నుంచి బయటపడి, అందంగా కనిపించాలనే ఆశని, చక్కగా తయారవ్వాలనే కోరికని వదిలేసుకొమ్మని, ఇతరులిచ్చే కాంప్లిమెంట్లని ఆస్వాదించరాదని చెప్పదు. అలంకరణలో స్త్రీల వ్యక్తిగత ఇష్టాలు, నిర్ణయాధికారం ఉంటాయి. కానీ వారి నియంత్రణలో లేని మార్కెట్ పెద్దది, అక్కడ స్వయం నిర్ణయాధికారం తక్కువ. మార్కెట్ ఆడవాళ్ళకిచ్చే 'ఛాయిస్' ఎటువంటిది? బట్టలు, చెప్పులు, హెయిర్ క్లిప్పులు చవకగా అందించటం సరే, మన వేడి వాతావరణానికి సరిపడే సౌకర్యవంతమైన బట్టలు దొరుకుతున్నాయా? ఆడవాళ్ళ చెప్పులు గట్టిగా నడిస్తే తెగిపోయేటట్లు ఎందుకు తయారు చేస్తున్నారు? సల్వార్‌లకి జేబులు ఎందుకుండవు? అత్యధిక శాతం వాడే చర్మ సౌందర్య ఉత్పత్తులకి ప్రభుత్వ నియంత్రణ ఉందా? వివిధ వయసుల ఆడవాళ్ల ఆరోగ్యంపై వీటి ప్రభావం ఏంటి? ఇవి కేవలం ఆడవాళ్లే కాదు, ఈ మధ్య ఫ్యాషన్ ప్రపంచంలోకి వచ్చిన మగవాళ్ళ గురించి కూడా వెయ్యాలి. వాళ్ళు వేసుకుంటున్న బిగుతు జీన్స్, వాడుతున్న హెయిర్ జెల్స్ శరీరంపై ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తాయి? ఈ వ్యవస్థీకృత సౌందర్య నమూనా మనుషులకి తమతో, ఇతరులతో ఏర్పడే సంబంధాలని ప్రభావితం చేసి, జీవితంలో వచ్చే ఒత్తిళ్లకి తోడయినప్పుడు దాని గురించి లోతుగా ఆలోచించాలి. మా ఆవిడ ఎప్పుడూ దుప్పటి లాంటి నైటీ వేసుకు తిరుగుతుంది అంటూ ఇంట్లో పని చేసేటప్పుడు కూడా అందంగా ఉండాలని ఆశించే భర్తలు, నేను అందంగా లేను కాబట్టే నాకు స్నేహితులు లేరు అని ఆత్మవిశ్వాసం దెబ్బతిన్న టీనేజీ పిల్లల కుంగుబాటు, ఉద్యోగినులు 'స్మార్ట్'గా తయారైతేనే ప్రమోషన్లు ఇచ్చే బాసులు, అమ్మాయిలు వ్యాక్సింగ్ చేసుకోకుంటే డేటింగ్ కష్టం అని నమ్మే యువతీ యువకులు %-% ఈ పరిణామాలన్నీ అందం ఒక సామాజిక సమస్యగా తయారయిందని తెలియచేస్తున్నాయి.

వ్యక్తిగతంగా సంతోషం కలిగించే స్థాయి నుంచి మనల్ని నియంత్రించే పనిముట్టుగా తయారయిన సౌందర్య పిపాసని మళ్ళా మన నియంత్రణలోకి ఎలా తెచ్చుకోవాలన్నది ఇప్పుడు మన ముందున్న సవాలు!

## అందుకే కులగణనకు ప్రధాని మోదీ అంగీకారం: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు.

ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. " ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు" అని రాహుల్ అన్నారు.

ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## జగన్ సొంత జిల్లాలో వైకాపాకు షాక్.

కడప: మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో వైకాపాకు గట్టి షాక్ తగిలింది. మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ చంద్ర వైకాపాకు రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటున్న ఆయన.. నేడు గుడ్‌బై చెప్పారు. జగన్‌తో మాట్లాడించాలని గత మూడునెలలుగా మాజీ ఎమ్మెల్యేను కోరుతున్నా పట్టించుకోవడం లేదని చంద్ర తెలిపారు. అనుచరుల అభిప్రాయం మేరకు భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఆయన తెదేపా లేదా జనసేనలో చేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

మడకశిరలోనూ..

శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలోనూ వైకాపాకు షాక్ తగిలింది. మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో మున్సిపాలిటీ పీఠాన్ని ఆ పార్టీ కోల్పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులకు ఛైర్‌పర్సన్ లక్ష్మీనర్సమ్మ, వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి పదేపదే ఆటంకం కలిస్తుండటంతో విసిగిపోయిన పలువురు కౌన్సిలర్లు కొన్నిరోజుల క్రితం తెదేపాలో చేరారు. మున్సిపాలిటీని ప్రగతిపథంలో నడిపేందుకు సరైన నాయకత్వం అవసరమని భావించి ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌లపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై అధికారులు నేడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సహా 15 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు.

## ఏపీటీఎస్ సేవలు మరింత విస్తృతం: మన్నవ మోహనకృష్ణ

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ఐటీ అభివృద్ధికి తీసుకొస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయాలను ప్రారంభిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకలాపాలను సమర్థంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక, సైబర్ సెక్యూరిటీ సేవలను మరింత విస్తరిస్తామన్నారు. ఏపీ అంతటా డిజిటల్ పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.

"రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ విధానాలను అమలు చేసే నోడల్ ఏజెన్సీగా ఏపీటీఎస్ వివిధ రకాల సేవలను అందిస్తోంది. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీంలో ఈ సంస్థ నమోదైంది. కీలకమైన సైబర్ సెక్యూరిటీ ఆడిట్లు, భద్రతా బలహీనతలను అంచనా వేసి వాటి పరిష్కారానికి చొరవ చూపే సామర్థ్యం మాకుంది. రాబోయే రోజుల్లో ఈ సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్‌ను కేవలం ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేటు రంగంలోకి విస్తరించబోతున్నాం. ఇందులో ముఖ్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, బీమా, ఆరోగ్యం, టెలికాం తదితర రంగాలు ఉండబోతున్నాయి. పొరుగు రాష్ట్రాల్లోనూ సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తద్వారా ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఏపీటీఎస్ ప్రొక్యూర్‌మెంట్ సర్వీసెస్ లక్ష్యం సుమారు రూ.600 కోట్లుగా నిర్దేశించాం" అని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

## 'ముందెళ్లి క్షమాపణ చెప్పండి': కర్నల్ సోఫియాపై మంత్రి వ్యాఖ్యలపై సుప్రీం సీరియస్

మొదటి పేజీ తరువాయి



పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీ పై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టు కు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి పిటిషన్‌ను రేపు విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా ఆయన తీరును తప్పుపట్టింది. "ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండి" అని ఆగ్రహం వ్యక్తంచేసింది.

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా 'సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమే'నని పేర్కొన్నారు.

భారత్ ఓవైపు.. పాక్ సైబర్ మంద మరోవైపు..!

అటు జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సీడబ్ల్యూ) కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూరు?డు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

## సరస్వతీనది పుష్కరస్నానమాచరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

మొదటి పేజీ తరువాయి

ఇవాళ వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు.

### సరస్వతి నవరత్న మాల హారతి

ప్రతిరోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాల హారతి ఉంటుంది. దీంతోపాటు కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలికంగా టెంట్ సిటీని నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసింది. ప్రతిరోజు సగటున లక్షన్నర మంది వస్తారని దేవాదాయశాఖ అంచనా వేసింది.


## అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకలు



ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి హోల్కర్ ఆలోచించి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేశారని చెప్పారు. పరిశ్రమలకు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటిపై ఆనాడే దృష్టి పెట్టారని అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకల ఏర్పాటు-కు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు మీనాక్షి లేఖీ, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ..మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హోల్కర్ చట్టసవరణలు చేశారని గుర్తుచేశారు. భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దళితులకు భూములు కేటాయించటం వారికీ సంక్షేమం అందించటంలో అహల్య భాయి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1795వ సంవత్సరం ముందే ఇవన్నీ చేశారంటే అహల్య భాయికు ఎంత ముందు చూపు ఉందో అర్థమవుతుందని తెలిపారు. చేనేత రంగం వెనుకబడుతున్న పరిస్థితుల్లో మహేశ్వర్ అనే ప్రదేశంలో వారి ఉనికిని కాపాడారని అన్నారు. మహిళల్లో ధైర్యాన్ని అహల్య భాయి నింపారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అహల్య భాయి సేవా కార్యక్రమాల కోసం రాష్ట్ర ఖజానా నుంచి ఎప్పుడు ఒక్క రూపాయి తీసుకోలేదని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు మన దేశంలోని గుడులు గోపురాలపై దాడులు చేశాయని చెప్పారు. ఆలయాలను పరిరక్షించటానికి గర్భగుడి ఉండాలనే ఆలోచనలతో అహల్య భాయి నిర్మించారని అన్నారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకు ఎన్నో ఆలయాలను అహల్యభాయి నిర్మించారని చెప్పారు.

మణికర్ణిక ఘాట్లు- వ్యాపారానికి ఉపయోగపడేలా ఒక ఆలోచనతో పరిపాలన ఉండేదని అన్నారు. ఇలాంటి చాలా గొప్ప నిర్ణయాలు ఆలోచనలతో అహల్య భాయి పాలన ఉండేదని చెప్పారు. ఇలాంటి వ్యక్తుల ఆలోచన ఆదర్శంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ఉద్ఘాటించారు. 11వ ఆర్థిక శక్తిగా ఉండే భారత్.. మోదీ హయాంలో 4వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని గుర్తుచేశారు. జపాన్ దేశం కంటే ఆర్థిక శక్తిగా ముందుండే రోజులు రాబోతున్నాయని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. అహల్య భాయి ఒక మహిళగా సమాజం కోసం ఎంతగానో కృషి చేశారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖీ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి లేఖీ మాట్లాడారు. 30సంవత్సరాల పరిపాలనలో అహల్య భాయి వినూత్న ఆలోచనలతో మహారాష్ట్రను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. పీశ్వాలకు ఉత్తర ప్రత్యుత్తరాలతో అహల్య భాయి చాతుర్యతను ప్రదర్శించారని చెప్పారు. మహిళ పీశ్వాలకు సైతం సమాధానం చెప్పి సమాజం కోసం అహల్య భాయి నిలబడ్డారని ఉద్ఘాటించారు. -ట్రైబల్ మహిళల అభ్యున్నతి కోసం అహల్య భాయి ఆలోచనలు చేశారని తెలిపారు. కాశీ, రామేశ్వరం, శ్రీశైలం లాంటి దేవాలయాల నిర్మాణాలను అహల్య భాయి చేపట్టారని గుర్తుచేశారు. అహల్య భాయి దూర దృష్టితోనే మందిరాల పున:నిర్మాణాలు చేపట్టారని మీనాక్షి లేఖీ పేర్కొన్నారు.

## భూసర్వేతో చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం: కేంద్ర మంత్రి పెమ్మసాని



గుంటూరు: భూమి అంటే మన దేశంలో గౌరవం, సెంటిమెంట్ అని.. ఆర్థిక భరోసా ఇస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

గుంటూరులోని ఐటీసీ హోటల్‌లో 'భూముల రీసర్వే-భూ రికార్డుల డిజిటలైజేషన్'పై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన కార్యశాల ప్రారంభించి మాట్లాడారు. భూ వివాదాలు ఏళ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటున్నాయని.. దీని వల్ల యజమానులు చాలా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అమెరికాలో ప్రజల ఇళు ,, భూమి వద్దకే అధికారులు వచ్చి రిజిస్ట్రేషన్ చేసి వెళ్తారని వివరించారు.

"సుమారు వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న భూముల సర్వే కాబట్టి జాగ్రత్తగా చేయాలి. సిబ్బంది కొరత, నిధులు సమస్య అధిగమించటంపై దృష్టి సారించాం. నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచిస్తున్నాం. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. భూసర్వే చిన్న, సన్నకారు రైతులకు, మహిళలు, ఎస్సీ ఎస్టీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో భూ రికార్డుల డిజిటలైజేషన్ సజావుగా జరిగేలా చూడాలి" అని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# గ్యాస్ వాడకం దారులకు నాణ్యమైన సేవలు అందించాలి

- పి.వి.మదన్ మోహన్
- తెలంగాణ గ్యాస్ డీలర్ల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి మేనేజింగ్ పార్టనర్ అంబుజా గ్యాస్





**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 15**
వంట గ్యాస్ వాడకందారులకు నాణ్యమైన సేవలు అందించినప్పుడే ఆ గ్యాస్ వాడకందారు సంస్థతో వ్యాపార అనుబంధాన్ని కొనసాగిస్తాడని అంబుజా గ్యాస్ ఏజన్సీస్ మేనేజింగ్ పార్టనర్ పి.వి.మదన్ మోహన్ అభిప్రాయపడ్డారు.హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ ప్రాంగణంలో నేడు జరిగిన 36వ వార్షికోత్సవ సమావేశంలో సంస్థ మరింత స్థిరంగా ముందుకు సాగడానకి దిశా నిర్దేశం చేశారు.1989 మే పదిహేనున అతి స్వల్ప గ్యాస్ కస్టమర్లతో ప్రారంభమైన సంస్థ మూడు పుష్కరాల కాలంలో సుమారు ఇరవై ఆరువేల ఇండేన్ కస్టమర్లకు సేవలందించే స్థాయికి చేరిందని పేర్కొన్నారు.విభిన్న మనస్తత్వం కల కస్టమర్లు ఎల్పిజి యానంలో ఏలాంటి సమస్యలు లేకుండా ముందకు సాగాలో నేర్పిందని తెలిపారు.ముప్పై ఆరు సంవత్సరాల వ్యాపార వ్యాపార రంగాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఈ ప్రాంత ప్రజల తోడ్పాటు ఎంతో వుందని తెలిపారు.వంట గ్యాస్ ప్రమాదాలు జరుగకుండా సిలిండర్ డెలివరి చేసేముందు కొన్ని నియమాలు పాటించాలని పిడిసి ముందస్తు తనిఖీ నిర్వహించడం ఓ రింగు లోపాలు గమనించ వచ్చని తెలిపారు.గత ఎప్రిల్ నుండి డిసెంబరు వరకు ప్రభత్వ పిలుపు మేరకు నిర్వహించిన బేసిక్ సేఫ్టీ చెక్ ప్రాథమిక భద్రతా తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి సిలిండర్ వాడేవిధానం,లీకేజి సమయంలో టోల్ ఫ్రీ నంబర్ 1906 డయల్ చేయడం లాంటి అనేక విషయాలపై అవగాహన కల్పించామని పి.వి.మదన్ మోహన్ తెలిపారు.కస్టమర్లు తమ గ్యాస్ రాయితీ పొందేందుకు ఈకేవైసి విధిగా చేసుకోవాలని,నాణ్యమైన రబ్బరు ట్యబులు వాడకపోతే ప్రమాద భీమా రాదని తెలిపారు.ఆయిల్ కంపనీలు ఐదు సంవత్సరాల కాలం పనికి వచ్చే సురక్ష రబ్బరు ట్యూబులు అందుబాటులోకి తెచ్చాయనివాటిని వాడాలని కోరారు.కాలం చెల్లిన రబ్బరు ట్యూబ్ వాడేవారి వివరాలు బిల్లుపై పొందుపరచడం జరిగిందని అదేవిధంగా ఈ కేవైసి డ్యూ వివరాలను కూడా అందిస్తున్నామని తెలిపారు...కస్టమర్లు ఓటిపి చెబితే మాత్రమే సిలిండర్ అందించే విధానం అమలులో వుందని తెలుపుతూ రీఫిల్ కొరకు వాట్సప్ నంబరు 8454955555 ఉపయోగించాలని కోరారు...గ్యాస్ ప్రమాదాలు జరుగకుండా వుండేందుకు కస్టమర్లు జాగ్రత్తగా వుండాలని వంట పని కాగానే స్టౌ రెగ్యులేటర్ నాబులు ఆఫ్ చేయాలని,వంట గ్యాస్ ప్లాట్ ఫాం కలిగివుండాలని,గాలి బయటికి పోయేందకు వీలుగా వెంటిలేషన్ మండడానకి ఆస్కారం వున్న వస్తువులు వంటగదిలో వుండరాదని పేర్కొన్నారు.
మనం పొందే 14.2 కిలోల సిలిండర్ బహిరంగ మార్కెట్లో 1400 కన్న ఎక్కువగా వుంటుందని కాని ప్రజలపై ఆర్థిక భారం వుండకూడదని ?920 కి అందిస్తున్నాయి.. కాబట్టి సిలిండర్ అవసరాన్ని బట్టి వాడాలని మదన్ మోహన్ కోరారు.కార్యక్రమంలో భాగంగా కేట్ కట్ చేసి మిఠాయిలు అందచేసారు...సిబ్బందిని కండువాలతో సత్కరించారు...ఈ కార్యక్రమలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ కస్టమర్లు గోపాల్ రెడ్డి,కరాటే రమేశ్,సుధాకర్ రెడ్డి స్టాఫ్ పవన్,శరత్,భరత్,భరత్ రెడ్డి,సరిత సీనియర్ డెలివరీ సిబ్బంది కనుకయ్య, భాస్కర్, సురేశ్, ప్రభు, దామోదర్, ప్రశాంత్, కుమార్, సాగర్, నర్సయ్య, రాంబాబు, సీను, రాజు, హరిశ్, కమలాకర్, అనీల్, సురేశ్, ప్రేమ్ చిన్న,సమ్మయ్య, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలకు కురవి మండలం అధ్యక్షుడి గా అప్లికేషన్ ఫామ్ అందజేసిన సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్...



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో జరిగిన వీరభద్ర ఏ/సి ఫంక్షన్ హాల్ లో జరిగిన సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పార్టీ నిర్మాణం కోసం జరుగుతున్న బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల ఎన్నిక కోసం మోదుగుల గూడెం గ్రామానికి చెందిన శ్యామల శ్రీనివాస్ మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ వారి ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లు పొట్ల నాగేశ్వరావు, రవళి రెడ్డి ల సమక్షంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేశారు.దీనికి ప్రతి స్పందనగా శ్యామల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సూచించిన నియమ నిబంధనలు కట్టుబడి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉండి ఏ కార్యక్రమాన్ని అప్పగించిన దగ్గరుండి అమలు అయ్యే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరినీ సమన్వాయం చేసుకొని కురవి మండలంలో భారీ మెజార్టీ ఇవ్వడం జరిగింది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ పదవి ఇచ్చిన, ఇవ్వకపోయినా పార్టీ చేసే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి,నియమ నిబంధనలతో కట్టుబడి అందరిని కలుపుకొని పోతూ కాంగ్రెస్ పార్టీకి ప్రవేశపెట్టిన పథకాలను కురవి మండలంలో గ్రామ గ్రామానికి మన పథకాలను చేరవేరుస్తూ మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజలందరికీ తెలియజేసేలాగా డోర్నకల్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ ప్రోగ్రాం జరిగిన నా వంతు బాధ్యతగా కాంగ్రెస్ కార్యకర్తలను అందర్నీ తీసుకువెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేపించాను. అదే కాకా ఎన్నో సేవాదృకమైన కార్యక్రమాలను చేస్తానని కురవి మండలానికి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరును తీసుకువచ్చి నా శాయశక్తుల కృషి చేస్తానని నన్ను నమ్మికుని ఉన్న మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపుతూ కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎన్నిక చేయాలని కోరారు

# యుద్ధం ఆపిన మోడీ.. దేశప్రజలకు సమాధానం చెప్పు




- ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15**
మహబూబాబాద్ పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్లో ఏకపక్ష నిర్ణయంతో యుద్ధం అపి కాల్పుల విరమణ చేసిన మోడీ దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసాడు. ఇదే అంశంపై బుధవారం నాడు స్థానిక అంబెడ్కర్ సెంటర్లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐసీసీ పిలుపుమేరకు జైహింద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్తాన్ పై కేంద్రం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పట్ల దేశమంతా హర్షం వెలుబుచ్చారన్నాడు. కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ నాయకత్వంలో వాయుసేన పాకిస్తాన్ ఎయిర్ బేస్ లను తుత్తునియలు చేసారన్నాడు. పదాతి దళం, నౌకా దలం కూడా పాకిస్తాన్ ను మట్టికరిపించేందుకు ముందుకెళ్తున్న సమయంలో అర్దాంతరంగా కాల్పుల విరమణ ప్రకటించడం సరైంది కాదన్నాడు. సైనికుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసి140కోట్ల మంది ప్రజలను మోసం చేసిన మోడీ సమాధానం చెప్పి తీరాలని తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కాడు. అటు అమెరికా జోక్యం, ఇటు చైనా చొరబాట్లు, టర్కీ పాక్ కు అండగా నిలవడం విదేశాంగ విధానంలోని డొల్ల తనాన్ని తెలియజేస్తోందన్నాడు. ఏదేమైనా ఉగ్రదేశమైన పాకిస్తాన్ కు సరైన గుణపాఠం నేర్పి పిఓకేను స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్నా మోడీ నిర్ణయంతో పరిస్థితులు తలక్రిందులయ్యాయని దుయ్యబట్టారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ కేంద్రం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వుంటుందన్నాడు.ఇంకా ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, మహ్మద్ ఖలీల్, పోతురాజు, సిరిపురం వీరన్న, గోనె శ్యామ్ రావు, రామగోని రాజు, సురేష్ నాయుడు, నీరుటి లక్ష్మీ నారాయణ, పద్మం ప్రవీణ్, సల్వాది దిలీప్, అరేండ్ల వెంకటేశ్వర్లు, కోడి శ్రీను, దండెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐకేఎంఎస్ మద్దతు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15**
మహబూబాబాద్ జిల్లా కార్మిక సంఘాలు ఈనెల 20న ఇచ్చిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెకు అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఆరోజు జరుగు సమ్మెలో కార్మిక కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చారు.అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఆఫీసు బేరర్ సమావేశం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ కార్మిక కర్షకుల హక్కుల హరించే విధానాలను వ్యతిరేకిస్తూ కార్పొరేట్ శక్తుల ఊడిగం చేస్తున్న మూడు విధానాలను నివసిస్తూ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశోక్య సాత్విక సమ్మెకు రైతు




సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈనెల 16 నుండి 19వరకు అన్ని గ్రామాలలో మన సంఘం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కార్మికులు చేసే పోరాటానికి మన సంఘం తరపున ప్రచారం చేస్తూ సంఘీభావం తెలియ జేయవలసింది గా గ్రామీణ భారత్ బంద్ ను మన సంఘ కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాం.సమావేశంలో నాయకులు మైనం యాకయ్య జి సక్రు యాదగిరి యుగంధర్ గజ్జి లింగన్న ఎస్కే తాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు ఘన సత్కారం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మే డివిజన్ పరిధిలో కల పెద్ద వంగర మండలం లోని గు%శీ%ట్ల కుంట గ్రామానికి చెందిన విద్యార్థినులు కొడకండ్ల లలో కల సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ఇంటర్ చదువు తున్నారు,. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితా లలో, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం లో చింత కింది కావ్య 467/470. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో చింతకింది స్పందన 992/1000 మార్కులు సాధించారు. వీరిని మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి పెండం రమేష్, పెద్ద వంగర మండలం పద్మ శాలి సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల సంతోష్, విద్యార్థినులను ఘనంగా సత్కరించారు, అదే విదంగా వారి తల్లి తండ్రులను అభినందించారు, ఈ కార్యక్రమం లో పెండం రమేష్ మాట్లాడుతూ పద్మ శాలి కులానికి చెందిన విద్యార్థి ని, విద్యార్థులు చదువులో ముందున్నారు. బాగా చదివి తల్లి తండ్రులకు, గ్రామానికి, మంచి పేరు తేవాలి అన్నారు. రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థుల చదువు గురించి సలహాలు, సహాయ సహకారాలు అందించుటకు జిల్లా, మండల సంఘం సభ్యులు సుముఖం ఉన్నారు. ఈకార్యక్రమంలో గంట్లకుంట గ్రామ అధ్యక్షులు ఎనగందుల స్వామి,చింత కింది, ప్రసాద్, ఆంజనేయులు,ఉప్పలయ్య పాల్గొన్నారు...

# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.15) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన అంబెపు శ్రీనివాస్ కుమార్తె భవాని - రవి కుమార్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వధించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీబీనగర్ పెద్దచెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.15)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఎయిమ్స్ వైద్య విద్యార్థి గురువారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడిని అభిజిత్ జాయ్ గా పోలీసులు గుర్తించారు.మృతదేహాన్ని బయటకి తీసి భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మృతిరాలి కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 15**
మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుంది... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గూడూరు మండలం,రాములు తండా ఇటీవల కాలంలో పిండి గిర్నీతో పిండి పడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన కీ.ఎ.శే.ఎ నూనవత్ వినోద కుటుంబానికి నష్టపరిహారంగా ఐదు లక్షల రూపాయలగల ఎక్స్ గ్రేషియా చెక్కును ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అందచేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... విద్యుత్ షాక్...వడ దెబ్బతో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం అండగా ఉండి ఆర్థికంగా చేయుతనిస్తామన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తూ ప్రతి కుటుంబానికి రెండు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని కొనియాడారు. 2017 నుంచి




కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయని....కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆలోచన ... ఏ.ఐ.సీ.సీ నిర్ణయం మేరకే కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేసేందుకే కార్యకర్తల నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# చెల్పూర్ హైస్కూలు మైదానంలో రబ్బి ఆటల పోటీలు




**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 15**
కరీంనగర్ జిల్లా రబ్బి కమిటీ ఆధ్వర్యంలో చెల్పూర్ హైస్కూలు మైదానంలో రబ్బి ఆటల పోటీలు ప్రారంభించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ పి. ఈ. టి లు సారయ్య , రాజిరెడ్డి పాల్గొనగా గౌరవ అతిథులుగా శిరీష ఆకినపెల్లి పాల్గొన్నారు.. రబ్బి జిల్లా ప్రెసిడెంట్ చిరంజీవి అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ శిరీష మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తును పొందడం కోసము శారీరక మరియు మానసిక దృఢత్వం అవసరమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న రబ్బి ప్రధాన కార్యదర్శి నిరంజన్ మరియు చెల్పూర్ హై స్కూల్ పి.ఇ.టి శ్రీనివాస్ కి విద్యార్థుల తరపున, వారి తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి -అఖిలపక్ష




**జన సముద్రంన్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.** అశ్వారావుపేట మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ,కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలు మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడులను తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లు కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో అమలు ఐదు సంవత్సరాలయింది.ఇప్పుడు వాటి అమలు చేసి కార్మికులకు పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నది. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసింది. సామాజిక సంక్షేమాలకి కోతలు పెట్టింది. సామాన్యులపై బారాలు మోపి కార్పొరేట్ కొత్త సంస్థలకు పెట్టుబడుదారులకు వేల కోట్లు రైతులు ప్రకటించింది. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోకపోవడం ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చి ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానము వెనక్కి నెట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 25 చేయాలని నిర్ణయించాయి.ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిషన్ మోర్చా ఎస్ కే యం సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ నేపథ్యంలో అఖిలపక్షంలో భాగమైన అశ్వరావుపేటలోని అన్ని పార్టీల నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అందరూ ఏకమై పాల్గొని విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన ఐదు శాతంగా ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70% ఆదాయం పోగుపడగా, 50 శాతం ప్రజల వద్ద కేవలం 3 శాతం మాత్రమే ఉండి రోజు గడవడమే కష్టంగా మారింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 70 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లింది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తున్నారు. 12 గంటల పనిని చట్టబడటం చేస్తున్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తున్నారు. కావున అఖిలపక్ష పార్టీలు, సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థ కార్మికులు ఉద్యోగులందరూ ఏకమై ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సయ్యద్ సలీం,గన్నిన రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, కూన చిన్నారావు. సిపిఐ ఎంఎల్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్, ఏఐటియుసి నాయకులు పటాన్ జలాల్,సిఐటియు నాయకులు పిట్టల అర్జున్, నరసింహారావు,సిపిఐ పట్టణ నాయకులు నూకవరపు విజయకాంత్, జోగిరాజు,జక్కం బలరాం, షేక్ సైదా, శ్రీను,కార్మిక సంఘాల నాయకులు రహమత్,మోర్తజ మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పదిలో మానుకోట ను మొదటి స్థానం నిలపడం అభినందనీయం



● **చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ , మే.15**
మహబూబాబాద్, జిల్లా గతంలో మానుకోట జిల్లా 10వ తరగతి ఫలితాలలో రెండు పదుల పై స్థానంలో ఉండగా, ఈసారి ప్రస్తుత విద్యాశాఖ అధికారి డి. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక టీం వర్క్ గా జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ బృందం అంతా కలిసి జిల్లాని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడం, ఇది సమైక్య కృషికి ఫలితం అని, కీలక పాత్ర పోషించిన విద్యాశాఖ అధికారి అభినందనీయులని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. పదిలో పదిలమైన స్థానాన్ని నిలపడం కోసం సర్వత్ర పనిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆధ్యాత్మికవేత్త డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్, ఆరోగ్య మిత్ర ప్రతినిధి వెనగంటి శుభ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాటుపై రాజకీయాలు మానాలి.



● **బండి సంజయ్**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 15**
రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అంశాన్ని రాజకీయ రాద్ధాంతానికి గురిచేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అన్ని రాజకీయ పార్టీలూ కలిసి రావాల్సిన అవసరం ఉందని సూచించారు. హుస్నాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించి గత నెలలోనే రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామని బండి సంజయ్ వెల్లడించారు. దీనిపై మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర ప్రభుత్వం వెబ్‌సైట్ ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో సరైన సమన్వయం చేయలేదు. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి రావాలని కోరుతున్నా,అని బండి సంజయ్ తెలిపారు.

# న్యాయవాది పొన్నం వేణుమాదవ్ అకాల మృతికి సంతాపం తెలియజేస్తున్నాము

● **యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్**



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.15)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
న్యాయవాది పొన్నం వేణుమాధవ్ అకాల మృతికి యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ తరపున సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని జిల్లా ప్రిన్సిపల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జయరాజు,డిఎల్ఎస్ కార్యదర్శి మాధవి లత,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ తెలియజేశారు.గురువారం రోజున జిల్లా కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ హాల్లో పొన్నం వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వేణుమాధవ్ న్యాయవాది వృత్తిలో ఉంటు అనేకమంది పేదలకు,వివిధ వర్గాల ప్రజలకు చట్టపరంగా న్యాయం కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశాడని అన్నారు.జిల్లా కోర్టు ఆవరణలో అకస్మాత్తుగా కుప్పకూలి హార్ట్ ఎటాక్ తో మరణించడం చాలా బాధాకరం అన్నారు.ప్రభుత్వం న్యాయవాది మృతికి స్పందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు,పాశం శ్రీదర్,బబ్బూరి హరినాద్, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.జంగారెడ్డి, చేగూరి ఐలయ్య, సిహెచ్.సిద్ధిరాములు, శారధ,నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తల్లిదండ్రుల పాదపూజ



**జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్:**
అమంగల్ మండల కేంద్రంలో సాయిరాం మెడికల్ అండ్ ఆప్టికల్ వారి సౌజన్యంతో వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా వివేక విద్యా భారతి పాఠశాలలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమానికి దాదాపు 250 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి యద్మ మాధవ రెడ్డి లీలా లక్ష్మారెడ్డి.ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము దంపతులు , వివేక విద్యా భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్. శ్రీనివాసులు , మహేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ సార్, శృతిలయ కల్చరల్ అకాడమీ డైరెక్టర్ చిత్తరంజన్ దాసు.ఆచార్య రమేష్ గురూజీ . ఉమాపతి గురుజి. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు తల్లిదండ్రులకు దివ్య ఆశీస్సులు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమానికి వందేమాతరం వాలంటీర్లు శ్రీశైలం వసంత ,కవిత , శ్యామల, నాగార్జున మాస్టర్ , దీపక్ మాస్టర్ గోపి మాస్టర్ జంగయ్య,అనిత , పల్లవి, ఉదయ్ కుమార్, అశోక్, సాయి చరణ్ రాహుల్ .తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



● **సింగిల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్**

**వెల్దండ,మే,16(జనసముద్రం న్యూస్)**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దటి శంకరమ్మ ఈ రోజు ఉదయం మరణించింది.విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సమయానికి అందుబాటులో లేకున్న గాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుద్దటి క్రిష్టాలు చేతుల మీదుగా వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 5000 రూపాయలను పంపించి కుటుంబాని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుద్దటి కిష్టాలు దాసరి మహేష్,మారేపల్లి శ్రీను, మట్ట భరత్ గౌడ్ చిమ్ముల తిరుపతి రెడ్డి,గుద్దటి నారాయణ, గుద్దటి కృష్ణయ్య, మట్ట నాగార్జున్ ,పుట్ట శివ, తదితరులు పపాల్గొన్నారు.

# పలువురి శుభకార్యములకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి






**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.15)**
**జనసముద్రం న్యూస్**
బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు మొహమ్మద్ షరీఫ్ కుమారుడు మహబూబ్ వివాహానికి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గోలీ పింగల్ రెడ్డి.బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు దేవరుప్పల పావని శ్రీధర్ ల కూతురు మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారి ఆద్విక ను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి.చిన్న రావులపల్లి వాస్తవ్యులు అంబేపు శ్రీనివాస్ కూతురు కుమారి భావన రవికుమార్ ల నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఎంపిటిసిలు పంజాల వెంకటేష్ గౌడ్,గూడూరు మహిపాల్ రెడ్డి,మండల కూర్మ సంఘం నాయకులు గుదే శ్రీశైలం, బిజెపి నాయకులు పొట్ట నవీన్,పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్ ,నాయకులు ఎలుగుల నరేందర్,సోమ శ్రీనివాస్ రెడ్డి, కాసుల అజయ్ గౌడ్,యాకూబ్, జహంగీర్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ దళితుల భూ సమస్యపై సీఎం ను కలిసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



● **పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.15) జనసముద్రం న్యూస్**
బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆద్వర్యంలో బోడుప్పల్ లో ఉన్న దళితుల భూ సమస్య పరిష్కారించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలసి చర్చించడం జరిగింది.దీనికి వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందడంతో దళితులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ల్యాండ్ పుల్లింగ్ క్రింద ప్రభుత్వం లేఅవుట్ చేయగా కొన్ని ఇబ్బందులతో ఆగిపోవడం జరిగింది.దళితుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించేందుకు సీఎంను కలిసామని త్వరలోనే భూ సమస్య పరిష్కారమవుతుందన్నారు.దీనితో పాటు బోడుప్పల్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

# బీబీనగర్ వద్ద తప్పిన పెను రైలు ప్రమాదం




**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.15) జనసముద్రం న్యూస్**
బీబీనగర్లో పెను రైలు ప్రమాదం తప్పింది.మిర్యాలగూడ - కాచిగూడ కు వెళ్లే ప్యాసింజర్ రైలు మిర్యాలగూడ నుండి కాచిగూడకు వెళ్తుండగా బీబీనగర్ వద్ద ఆగింది.పైలెట్ భోగి వెనుక భాగంలో బోగి క్రింది భాగంలో మంటలు ఏర్పడ్డాయి.గమనించిన ప్రయాణికులు,పైలెట్ రైల్వే సిబ్బందికి సమాచారం అందించడంతో అప్రమత్తమై ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకున్నారు.దీంతో పెను రైలు ప్రమాదం తప్పింది.ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్లో నిలిపివేశారు. ప్రయాణికులు వేరు వేరు మార్గాల్లో హైదరాబాద్ కు బయలుదేరారు.

# ఘనంగా లంబాడి హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు



**వెల్దండ,మే,16(జనసముద్రం న్యూస్)**
ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి లంబాడి హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి బొకే పూలమాల శాలువాతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. శంకర్ నాయక్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాసింగ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పుల్లయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ పై దాణా, విత్తనాల పంపిణీ..!

- రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం..!
- ఎమ్మెల్యేలు జూలకంటి, చదలవాడ.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయమని ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవింద్ బాబు ఉద్ఘాటించారు. గురువారం కారంపూడి మండల కేంద్రంలోని పశు వైద్యశాల నందు రైతులకు సబ్సిడీపై పశువుల దాణా, పశుగ్రాస విత్తనాలను పంపిణీ కార్యక్రమం అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, విశిష్ట అతిధిగా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబులు హాజరయ్యారు. 50 శాతం సబ్సిడీ పై పశువుల దాణా, 70 శాతం పశుగ్రాసం విత్తనాలను రైతులకు అందజేశారు.

**రైతు సంక్షేమానికి జగన్ రెడ్డి తూట్లు పొడిచారు..!**




ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి దూట్లు పొడిచారని ఎమ్మెల్యే జూలకంటి వాపోయారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పశువుల దాణా, పశుగ్రాసం కోసం అందించే గడ్డి విత్తనాలను సద్వినియోగపరచుకొని, పాడి పరిశ్రమను వృద్ధి చేసుకోవాలని సూచించారు.

**వరికపూడిశెలను కచ్చితంగా పూర్తి చేస్తాం..!**
కూటమి ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు ప్రజల జీవనాడి వరికపూడిశెలను కచ్చితంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అరవింద్ బాబు స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని.., నిలిచిపోయిన అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపై రైతు దృష్టి సారించినప్పుడే స్థితిగతులు మారతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాంతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మోహన రెడ్డి, దుర్గి పశు వైద్యులు డాక్టర్ దిలీప్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య,కారంపూడి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మాచర్లలో 19 న మినీ "మహానాడు"



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపం నందు ఈ నెల 19, సాయంత్రం 4 గంటలకు మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఇతర ముఖ్య నేతలు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని వెల్లడించారు. స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జయంతిని స్మరించుకుంటూ తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడుకు మద్దతుగా నియోజకవర్గాల్లో మినీ మహానాడు నిర్వహించడం అనవాయితీ అని ఆయన పేర్కొన్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున తరలివచ్చి మినీ మహానాడును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మంత్రి లోకేష్, బాలకృష్ణతో చీఫ్ విప్ జీవీ, మక్కెన సమావేశం



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో గురువారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు. ముఖ్యమంత్రి నివాసం ఉండవల్లిలో ఈ మేరకు వారిద్దర్ని కలిశారు. మంత్రి లోకేష్‌కు ఒక మొక్కను బహూకరించారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వారిద్దర్ని ప్రత్యేక కలవాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నామ ని, ఈ రోజు కుదరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన విషయాలతో పాటు వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.

## రోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అధికారులు.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డు నందు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి (గుంటూరు జిల్లా లోని "బెల్లంకొండ-పిడుగురాళ్ళ రైల్వే కి మీ 73/0-1" మరియు "జూలకల్లు-పిడుగురాళ్ళ రహదారి కి.మి 10/340 వద్ద" ఎల్ సి నెం.64 బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు , జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే గారు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , యువ నాయకులు యరపతినేని నిఖిల్ , నాయకులు



మరియు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని దర్శించుకున్న బీజేపీ నేత కొత్తపల్లి గీత దంపతులు

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, మే 15 :**
అరకు మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి గీత , ఆమె భర్త ప్రముఖ పారిశ్రామికవేత్త రామకోటేశ్వరరావు గురువారం ఉదయం ఒంటిమిట్టలో వెలిసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి , సంప్రదాయ పద్ధతుల్లో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, శ్రీ కోదండరాముని ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ విశిష్టత, చారిత్రక నేపథ్యం, దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను అర్చకులు ఈ సందర్భంగా వివరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈమె వెంట బీజేపీ జిల్లాస్థాయి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరిలో అన్నమయ్య బిజెపిజిల్లా అధ్యక్షుడు



సాయి లోకేష్, బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, బిజెపి ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, కత్తి జగదీష్, కత్తి వెంకటరత్నం, వెంకటసుబ్బారెడ్డి, అన్వేష్ కుమార్ యాదవ్, శివ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గీత దంపతుల రాక పట్ల అభిమానంతో స్పందించిన కార్యకర్తలు, ప్రజలు ఆలయానికి తరలివచ్చారు.

# మీడియా అక్రిడేషన్లపై మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
ముగ్గురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ మంత్రులు పార్ధసారధి, కందుల దుర్గేష్ సభ్యులుగా ఉప సంఘం. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, ఇతర మీడియా సంస్థలకు సంబంధించి మీడియా అక్రిడేషన్ పై నివేదిక ఇవ్వనున్న మంత్రి వర్గ ఉప సంఘం. క్యాబినెట్ సబ్ కమిటీ నియమించిన వేళ, అక్రిడేషన్ సంబంధించిన విధి, విధానాలు రూపొందించడానికి సమయం పట్టే క్రమంలో మరో మూడు నెలలు అక్రిడిటేషన్ కార్డులు పెంచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం.

## కలిసికట్టుగా కృషి చేసి క్రీస్తు ఆలయాన్ని నిలబెట్టారు..!



- ఎమ్మెల్యే జూలకంటి

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
క్రీస్తు ఆలయాన్ని నిలబెట్టేందుకు అన్ని వర్గాల వారు కలిసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండలం, మండాది ఎస్సీ కాలనీలో ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ నూతన క్రీస్తు మందిరం, కమిటీ హాల్ ను ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. దాదాపు 16 ఏళ్లుగా నిర్మాణ దశలో ఉన్న చర్చి.., కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సంయుక్త ఆర్ధిక సహకారంతో అన్ని హంగులతో పూర్తి చేశారని క్రైస్తవులు, సంఘ పెద్దలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రయాణికులకు తాగునీటి సమస్యను తీర్చిన మాచర్ల డిపో మేనేజర్.




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
మాచర్ల డిపోలో ఇప్పటివరకు ప్రయాణికులకు త్రాగునీరు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గత కొంతకాలం నుండి బస్టాండ్ లో ఆర్ఓ ప్లాంట్ మరమ్మతులు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురి అయ్యారు. గమనించిన మాచర్ల డిపో మేనేజర్ ఆర్ ఓ ప్లాంట్ ను ఆర్టీసీ ఫండ్స్ నుండి కొంత మొత్తం వెచ్చించి ఆర్ఓ ప్లాంట్ ను మరమ్మతులు చేయించడం జరిగింది. ప్రస్తుతం ప్రయాణికులకు ఎటువంటి త్రాగునీటి సమస్య ఇబ్బంది లేదు డిపో మేనేజర్ పాత్రికేయులకు తెలిపారు.

## గురజాల నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో పాల్గొన పల్నాడు కలెక్టర్.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు మరియు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే గారి ఆధ్వర్యంలో గురజాల నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , జిల్లా రెవెన్యూ అధికారి మురళి , జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ , ఆర్డీవో మురళీకృష్ణ , నియోజకవర్గ పరిధిలోని మండల తహసీల్దార్లు, మరియు నియోజకవర్గంలోని అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన సంబంధిత అధికారులు



పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం లోని ప్రజల నుండి సమస్యల వినతి పత్రాలను స్వీకరించి పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరిగింది.

## నరసరావుపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
నరసరావుపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గన్నే వెంకట సుబ్బారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎన్వి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా శ్రీరామినేని ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జాయింట్ సెక్రటరీగా గుండా రాజేష్ కుమార్ ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా గతం నుండి సునీల్ సింగ్ కొనసాగుతున్నారు. ప్రస్తుతం సునీల్ సింగ్ నే కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి
- దేశ సంపదను కాపాడుకుందాం
- కార్మిక వర్గాన్ని రక్షించుకుందాం
- జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

**జనసముద్రంన్యూస్, మే 15, నర్సరావుపేట**
15.5.2025 అనగా గురువారం పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్, బస్టాండ్ దగ్గర సివిల్ సప్లై కార్మికుల ఆధ్వర్యంలో ఏ ఐ టి యుసీ ఆధ్వర్యంలో మే 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సివిల్ సప్లై కార్మికులకు కరపత్రాలు ప్రచారం చేయటం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్ష,కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, రైతు సంఘం నాయకులు చక్రవాకం సత్యనారాయణ రాజు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, జానీ, దత్తు సుబ్బారావు, నారాయణ, జమ్మలమడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మధుబాబు.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 15.**
కారంపూడి పట్టణంలో ,పద్మావతి కళ్యాణ మండపంలో టీడీపీ నాయకులు బొల్నేడి శ్రీనివాసరావు గారి కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొన్న, దంపతులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు.

# ఐడియా అదిరింది బాసు..

● ఇంటి వద్దకే కుట్టు మిషన్ సేవలు

**జనసముద్రంన్యూస్, మే 15**

ప్రతి మనిషికి కష్టాలు, సమస్యలు సహజం. సమస్యలు వచ్చినప్పుడు కుంగిపోకుండా కాస్త మనసు పెడితే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఇట్టే దొరుకుతుంది అందుకు పెద్ద, పెద్ద చదువులు చదుకోవాల్సిన అవసరం లేదని గతంలో చాలా మంది నిరూపించారు. తాజాగా ఓ దర్జీ కూడా అదే బాటలో పయనించాడు. ప్రస్తుతం టైలరింగ్ వృత్తిలో అనేక మార్పులు వచ్చాయి. రెడీమేడ్ దుస్తువులు, డిజైనరీ బోటిక్స్ పుణ్యమా అని సాధారణ టైలర్లకు చేతినిండా పనిలేకుండా పోతోంది. దీంతో పూట గడవని స్థితిలోకి కొంతమంది టైలర్లు వెళ్లిపోతున్నారు. ఈ క్రమంలో కృష్ణా జిల్లాకు చెందిన టైలర్ షేక్ కాలేషా వినూత్నంగా ఆలోచించాడు. ప్రస్తుత రోజుల్లో అన్ని సేవలు ఇంటి వద్దకే రావటాన్ని గమనించి, టైలరింగ్ సేవలను కూడా ఇంటి వద్దకు తీసుకెళ్లాలని



అనుకున్నాడు. మరీ ఆ వివరాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం వణుకూరుకు చెందిన షేక్ కాలేషా టైలర్ వృత్తితో జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. తొలుత గ్రామంలో టైలరింగ్ దుకాణాన్ని నిర్వహించేవాడు. అయితే, కాలక్రమేణా షాపుకు ఆదరణ తగ్గిపోయింది. కొంత మంది బట్టలు కుట్టించుకున్నా ఇచ్చే మొత్తం కంటే, అప్పులు పెట్టేదే ఎక్కువైంది. దీంతో కుటుంబ జీవనం కష్టంగా మారింది. వేరే పని వెతుకుందామా అంటే.. తెలిసింది టైలరింగ్ పని ఒక్కటే. టైలరింగ్ వృత్తి ద్వారానే ఏదో విధంగా ఆదాయం పెంచుకోవాలని భావించాడు. ఈ క్రమంలో మొబైల్ టైలరింగ్ ద్వారా ఉపాధి పొందాలనుకున్నాడు. ఆలోచనలో భాగంగా తొలుత ఓ రిక్షాను కొని దానికి కుట్టుమిషన్ను అనుసంధానించాడు. ఎక్కడికైనా తీసుకుని వెళ్లేందుకు అనుగుణంగా మార్పులు చేశారు. గ్రామంలో కాలనీల్లో తిరుగుతూ ఇంటి వద్దే పాత, చిరిగిన బట్టలు కుట్టడం ప్రారంభించాడు. ఈ సేవలకు మంచి ఆదరణ లభించటంతో.. టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి పొరుగూళ్లకు తన సేవలను విస్తరించుకున్నాడు. రోజుకో గ్రామం చొప్పున తిరుగుతూ ఉపాధి పొందుతున్నాడు. ప్రస్తుతం అవసరం ఉన్న వాళ్లు కాలేషాకు ఫోన్ చేసి మరీ పిలింపించుకుని బట్టలు కుట్టించుకుంటున్నారు. షాపు నిర్వహించటం కన్నా మొబైల్ టైలరింగ్ సేవలతోనే లాభం ఉందని కాలేషా చెబుతున్నాడు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు చనిపోయిన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనసముద్రంన్యూస్, మే15, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఇటీవల అకాల మరణం చెందిన టీడీపీ కార్యకర్త ఆలేటి మరియదాసు కుటుంబానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి, జనసేన కార్యకర్తల సంయుక్త సహకారం తో 5,500/- రూ.లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## తీవ్రవాదుల చర్యలకు ప్రతి చర్యలు లకు మాక్ డ్రిల్ ఏర్పాటుచేసిన స్థానిక అధికారులు. కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మార్వో.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 15.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని స్థానిక గ్రామమైన విజయపురి సౌత్ నందుగల ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల నందు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాచర్ల ఎమ్మార్వో పాల్గొన్నారు. ఈ కళాశాల నందు ది.14.05.2025 నాడు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తీవ్రవాదుల చర్యలకు ప్రతి చర్యలు ఏ విధంగా చేసుకోవాలి వివరంగా తెలియజేయడానికి ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ద్వారా పోలీసు శాఖ మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ సీఐ మరియు మాచర్ల ఎమ్మార్వో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**జనసముద్రం న్యూస్‌లిమే15**

కృష్ణాజిల్లా మచిలీపట్నం లోని కోనేరు సెంటర్ వద్ద శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము ఆవరణ నందు రాధా రంగా మిత్రమండలి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు %డ% జనసేన నాయకులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో మరియు జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షురాలు శ్రీమతి లంకి శెట్టి నీరజ తెలుగుదేశం నాయకురాలు ఆధ్వర్యంలో ఘనంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో మచిలీపట్నానికి వివిధ పనులకై వచ్చిన వారు మజ్జిగ త్రాగి చాలా రుచికరంగా ఉన్నాయని తెలియజేస్తూ మందు వేసవిలో ఇలాంటి కార్యక్రమాలు పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు కు ముందుండేది రాధా రంగ మిత్రమండలి వారేనని అక్కడ వారు కొనియాడినారు. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ వంగవీటి మోహనరంగా అన్నదానం అన్న,మజ్జిగ పంపిణీ కార్యక్రమం అన్న,చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆయనకు ఎంతో ఇష్టమైనవని అందువలన మేము ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయబట్టడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేసినారు. రాష్ట్రంలో రాధా రంగా మిత్రమండలి కమిటీల ఆధ్వర్యంలో అన్నిచోట్ల ఈ యొక్క మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుచున్నదని శ్రీమతి లంకిశెట్టి నీరజ తెలిపినారు. ఈ కార్యక్రమానికి రంగా అభిమానులు,కూటమి నాయకులు. ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి,విన్నకోట సుబ్బారావు,చలమల శెట్టి మల్లేశ్వరరావు, శంకరు,బడుగు ఉమాదేవి,కొక్కు పద్మ,మణి కుమారి,వేముల కుమారి,లతీఫ్ ఉన్నిసా, భవాని,తూము వెంకటరత్నం,మద్దాల నాగార్జున,చలమలశెట్టి ఆంజనేయులు. తదితరులు పాల్గొని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జయప్రదం గావించినారు.

## టీటీడీ భక్తులకు బంపరాఫర్ - రామకోటి తరహా లో గోవిందా నామ రాస్తే కుటుంబం మొత్తానికి వీఐపీ బ్రేక్ దర్శనం..!!

**జనసముద్రంన్యూస్, మే 15 , తిరుపతి**

రామకోటి తరహాలో గోవింద కోటిని ఎవరైతే రాస్తారో వారికి, వారి కుటుంబసభ్యులకు వీఐపీ దర్శనాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రవేశపెట్టినా, ఇప్పటివరకూ పెద్దగా ప్రచారంలో లేదు. 25 ఏళ్లు, లేదా అంతకంటే తక్కువ వయసున్న వారు ఈ గోవింద కోటి రాసేందుకు అర్హులు. వారు 10,01,115 సార్లు గోవింద కోటి రాస్తే వారితో పాటు కుటుంబ సభ్యులందరికీ వీఐపీ బ్రేక్?దర్శనం చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు ఎక్కడపడితే అక్కడ దొరకవు. కేవలం టీటీడీ సమాచార కేంద్రాలు, పుస్తక విక్రయ కేంద్రాలు, ఆన్?లైన్?లోనే గోవింద కోటి నామాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పుస్తకం ఒక్కోటి 200 పేజీలు ఉంటాయి. ఇందులో 39,600 నామాలు రాసుకోవచ్చు.కుటుంబం మొత్తానికి బ్రేక్ ఇలా 10,01,116 గోవిందకోటి నామాలు పూర్తి చేయడానికి దాదాపు 26 పుస్తకాలు అవసరం అవుతాయి. కోటి నామాల పుస్తకాలను రాయడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని టీటీడీ అంచనా వేసింది. ఈ గోవిందకోటి నామాలను రాయడం పూర్తి చేసిన వారు వాటిని తిరుమలలోని టీటీడీ పేష్కార్?కార్యాలయంలో అందిస్తే, వారికి మరుసటి రోజు వీఐపీ బ్రేక్?దర్శనం కల్పిస్తామని పేష్కార్?రామకృష్ణ తెలిపారు. యువతలో ఆధ్యాత్మికం పెంచడానికి, అలాగే సనాతన ధర్మంపై ఆసక్తిని కల్పించడానికి టీటీడీ కొత్త ఆలోచన చేసింది.



మొదటిసారిగా గోవిందకోటి నామాల పుస్తకాన్ని కర్ణాటకకు చెందిన కీర్తన గతేడాది ఏప్రిల్?లో పూర్తి చేశారు. బెంగళూరులో ఇంటర్?పూర్తి చేసిన ఆమె 10,01,116 సార్లు గోవింద నామం రాసి టీటీడీకి సమర్పించారు. కీర్తన కుటుంబానికి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించారు.

## తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ జూన్ 12న అమలు...!



**జనసముద్రంన్యూస్, మే 15, మాచర్ల.**

సూపర్ సిక్స్" లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతి తల్లితండ్రులకు తల్లికి వందనం పథకం కింద ప్రతి పిల్లవాడికి 15,000రూ.లు జూన్ 12వతేదిన అమలు చేయబోతున్నారు. అలాగే రైతులకు "అన్నదాత సుఖీభవ" పథకం కింద మూడు విడతల్లో 20,000రూ.లు జమ అవుతాయని అని మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి,మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు కలసి తెలియజేయటం జరిగింది.

## దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీ పార్టీలోకి చేరిన ప్రముఖ ఎన్.ఆర్.ఐ లు... గొర్రెపాటి సుధారెడ్డి & వేమూరి నాగేశ్వరరావు



**15-05-2025: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రముఖ ఎన్నారై గొర్రెపాటి సుధా రెడ్డి మరియు ప్రముఖ అడ్వకేట్ వేమూరి నాగేశ్వరరావు ఏపీ బిజెపి రాష్ట్ర కార్యాలయం నందు ఏపీ బీజేపీ పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు అనంతరం దగ్గుబాటి పురందేశ్వరి బిజెపి పార్టీలోకి ఇరువురిని ఆహ్వానించారు అనంతరం బిజెపి పార్టీ కండువాతో పాటు, బాధ్యతలను కూడా తమ మీద ఉంటాయి అని గుర్తుపెట్టుకోవాలి అని అన్నారు.... గొర్రె పాటి సుధా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీలో చేరటం మరియు దగ్గుబాటి పురందేశ్వరి గారి నాయకత్వంలో నడవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.. ఈ నేపథ్యంలో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న ఎన్ఆర్ఐ లకు ఇరువురికి బిజెపి నేత కాకాని తరుణ్ హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు బిజెపి పార్టీలో కార్యకర్తలకు నాయకులకు అందరికీ సముచిత స్థానం బిజెపి పార్టీ కల్పిస్తుందని హామీ ఇచ్చారు అనంతరం మీడియాతో ముచ్చటించారు.

## పేదలకు సైతం ఉన్నత పదవులు ఇవ్వటములో భారతీయ జనతా పార్టీకే సాధ్యమని బిజెపి నాయకులు తుర్రం. అశోక్ కుమార్ తెలిపారు

● అల్లూరి జిల్లా ఇంచార్జి రంపచోడవరం డివిజన్

**జన సముద్రం న్యూస్ తేది 15**

పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుందని మరోసారి రుజువు చేసింది బిజెపి 25 సంవత్సరాలుగా పార్టీ జెండాను మోస్తూనే ఉన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం కు రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరి 2019లో బిజెపి పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అపజయం పొంది న కూడా నిరాశ చెందకుండా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ పార్టీకి పూర్తి సమయం ఇచ్చి ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీకి ఏనలేనటువంటి సేవలు అందించారు. నిరుపేద కుటుంబాలు పుట్టినప్పటికీ ఏనాడు కూడా నిరాశ చెందకుండా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేసుకుంటూ వచ్చారు వారు పనిని గుర్తించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని బిజెపి నాయకులు తుర్రం అశోక్ కుమార్ దొర తెలియజేశారు.చింతూరు మండలం బిజెపి నాయకులు తుర్రం అశోక్,మరియు తుర్రం రాంకోటి రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్ పర్సన్ సోళ్ల బొజ్జిరెడ్డి ని రంపచోడవరం పి ఎం ఆర్ సి నందు కలిసి శాలువాతో సత్కరించారు. తదనంతరం చింతూరు డివిజన్ సంబందిచిన



సమస్యలు విషయాలు వివరించారు. సానుకూలం స్పందించి త్వరలో చింతూరు డివిజన్ పర్యటనకు వాస్తానని తెలియజేసారు

## మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్, మాచర్ల, మే 15:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపం నందు ఈ నెల 19వ తేదీన, సాయంత్రం 4 గంటలకు మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఇతర ముఖ్య నేతలు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని వెల్లడించారు. స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జయంతిని స్మరించుకుంటూ తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడుకు మద్దతుగా నియోజకవర్గాల్లో మినీ మహానాడు నిర్వహించడం అనవాయితీ అని ఆయన పేర్కొన్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున తరలివచ్చి మినీ మహానాడును జయప్రదం చేయాలని ఆయన కోరారు.



# అకాల వర్షానికి అన్నదాత అయోమయం





- తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి
- కదిలిన యంత్రాంగం
- అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని స్వయంగా చూసిన తహసిల్దార్ శ్రీనివాస చారి

కొల్చారం, మే16, (జనసముద్రం న్యూస్):-

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం రైతుల కళ్ళముంది అకాల వర్షానికి ధాన్యం కొట్టక పోతుంటే రైతుల కన్నుల నుంచి కన్నీరు కాదు రక్తపు నీరు... అన్నమో రామచంద్ర అంటూ రైతులు బోరుణ వినిపిస్తున్నారు. ఈ సంఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తూకం వేస్తున్న ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లర్లకుతరలించాలనినిర్వాహకులకుసూచించారు మండలంలోని కొల్చారం చిన్నగనాపూర్ రంగంపేట తుక్కాపూర్ పైతర కోనాపూర్ ఏటిగడ్డ మాందాపూర్ ఎనగండ్ల గ్రామాలలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని గురువారం తహసిల్దార్ పరిశీలించారు ఈ సందర్భంగా రైస్ మిల్లర్లకు ఫోన్ చేసి మాట్లాడారు తూకం వేసిన ధాన్యాన్నికి లారీలను పంపించి వెంట వెంటనే ధాన్యాన్ని తీసుకువెళ్లాలని తెలియజేశారు కొనుగోలు కేంద్రాల నిర్వహణకు లారీల సమస్య వచ్చినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కొల్చారం తాసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు గిర్దవారి ప్రభాకర్, సొసైటీ చైర్మన్మనోహర్ రైతులు తదితరులు పాల్గొన్నారు..

**ఒకవైపు లారీల కొరత.... మరోవైపు అకాల వర్షం...**

ఒకవైపు అకాల వర్షం ఓవైపు లారీల కొరత చూసిన రైతన్నకు తిప్పలు తప్పడం లేదు. రైతుల వరి ధాన్యం తడిసి ముద్ద అయితే రైతులను రైతుల వైపు కన్నెత్తి చూడని రాజకీయ నాయకులు.. ఇప్పటివరకు కూడా రాజకీయ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని వివిధ గ్రామాల రైతును ఆరోపిస్తున్నారు. మా కష్టాలు అవసరం లేదు వారి పదవుల కోసమే మా దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతారు తప్ప మా తిప్పలు వారికి అవసరం లేదు అని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వర్షాకాలానికి ముందే పూర్తి చేసుకోవాలి

- జిల్లాలో 80 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు
- ఎల్కతుర్తి మండలం లో పర్యటించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం మే 16

గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పుడు వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి. ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.మండలంలోని వీరనారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు.

గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టనిఇండ్లనుఎప్పటినుండిప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు.

అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు స్థానికులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు





- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినయు కోమటిరెడ్డి
- రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ బీర్ల ఐలయ్య .
- సాయిబాబా దేవాలయంలో అల్పాహారం...

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి: మాజీ మున్సిపల్ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రె జహంగీర్ జన్మదిన వేడుకలు భువనగిరిమున్సిపల్పట్టణ వ్యాప్తంగా అట్టహాసంగా అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ నివాసం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు బారులు తీరారు. సన్మానాలతో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని తన నివాసం వద్ద తన కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పట్టణంలోని పలు వార్డులలో పయనమయ్యారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన వివేర హోటల్ లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అండెం సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భువనగిరి పట్టణంలోని 8వ వార్డు తోపాటు, వార్డు వార్డున మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకల కేకులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కట్ చేసి ప్రజలకు కార్యకర్తలకు పంచిపెట్టారు. గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి ఇప్పటికి కూడా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ క్రేజ్ తగ్గలేదని పలువురు చర్చించుకోవడం ఆయనకు ప్రజల్లో ఉన్న పట్టును ఏపాటిదో తెలియజేస్తుంది. ఆయా కార్యక్రమాల్లో పోత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఎనగండ్ల సుధాకర్, ముత్యాల మనోజ్ యాదవ్, బర్రె నరేష్ బింగి నరేష్, సయ్యద్ ముల్తానిషా, గ్యాస్ చిన్న, దాకూరి ప్రకాష్, పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, దళిత నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

**సాయిబాబా దేవాలయంలో అల్పాహారం**

భువనగిరి మున్సిపల్ పట్టణ వాస్తవ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రె జహంగీర్ పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా దేవాలయంలో భక్తుల మధ్య తన కుటుంబ సభ్యులతో కలిసి తన పుట్టినరోజు జరుపుకొని భక్తులకు బాటసారులకు అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయండి :-జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.16)జనసముద్రం న్యూస్ :

చర్లపల్లి డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

ఆయన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి చర్లపల్లి డివిజన్ లో గురువారం రోజున పర్యటించారు.చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ,నెహ్రూ నగర్,సాయి నగర్ కాలనీ,వాసవి శివ నగర్ కాలనీ,వైష్ణవి నగర్ కాలనీ,సోనియాగాంధీ నగర్ కాలనీ,సాయి కృష్ణ నగర్ కాలనీ,లోకమాత కాలనీల్లో రోడ్లు అస్తవ్యస్తంగాఉన్నాయని,పార్కులు,కమిటీహాల్,డ్రైనేజీ పనుల గురించి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వివరించారు.

జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి పనులకు నిధులు కేటాయిస్తానని హామీ ఇవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిసి జగన్ నాయక్,ఈఈ నాగేదార్,డిఈ బాలకృష్ణ,ఏఈ స్వరూప,వర్క్ ఇన్స్పెక్ట్ ప్రవీణ్,ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,బొడిగె ప్రభు గౌడ్,మైలారం బాల్ నరసింహ, ఎస్.రాజుగౌడ్,భాను చందర్,అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 16

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తత్రయ కాలనీ నుండి ఎల్లమ్మ చెరువు వరకు ఉన్న ఓపెన్ నాలా పూడిక తీత (డీసిల్టింగ్) పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. వేసవి కాలంలోనే పనులు పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి వరద నీరుతో కాలనీలు ముంపుకు గురవ్వకుండా చూడాలని అధికారులకు సూచించారు.

రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జి.ఎచ్.ఎం.సి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, జగదీష్, పోశెట్టిగౌడ్, రవీందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మె -దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.15) జనసముద్రం న్యూస్ భువనగిరి:

కేంద్ర ప్రభుత్వం ఆలమిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని మోడీ విధానాలను మోడీ కార్పొరేట్ పెట్టుబడుదారి విధానాలను ఎండగట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.

గురువారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశం ఉద్దేశించి దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ దారి విధానాల అవలంబిస్తూ కార్మిక వర్గాన్ని అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు దాసోహం చేయిస్తున్నదని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ శ్రమదోపిడి చేస్తున్నదని సుప్రీంకోర్టు చెప్పిన తీరు ప్రకారంగా కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని కీళ్ల తరబడిగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వయసు వహిస్తూ బానిసలుగా పని చేసుకుంటున్నారని బ్రిటిష్ వారి కాలంలో ఎలాంటి హక్కులు లేకుండా కార్మికులతో పని చేయించుకునే విధంగానే దేశ ప్రధాని మోడీ బ్రిటిష్ కాలాన్ని గుర్తించే విధంగా చేస్తున్నాడని కార్మికుల హక్కుల రక్షణకై జరుగుతున్న దేశభక్తి సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మోడీ విధానాలను వ్యతిరేకించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు స్వామి,శంకర్,ఐలయ్య,ఎల్లేష్,బుజ్జమ్మ,కిష్టమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మి ధర్మశాల కమిటీ చైర్మన్ గా మంచికంటి కృష్ణ మూర్తి నియామకం




జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి పట్టణం లోని మహాలక్ష్మి ధర్మశాల కమిటీ ని ఇండోమెంట్ ఎస్పై లక్ష్మి మంచూకంటి కృష్ణ మూర్తి గారికి ప్రమాణ స్వీకరించరు ఈ సందర్భంగా వారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు మరియు కమిటీ సభ్యులు గా బేలీదే ఆనంద్. జాలూరు కృష్ణ మూర్తి. కుకడపు సంతోష్ కుమార్. రంగా పద్మావతి లను కూడ ప్రమాణ స్వీకరించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ధర్మ శాల అభివృద్ధి కి కృషి చేస్తా అని హామి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు పొత్నాక్ ప్రమోద్ కుమార్. బర్రె జహంగీర్. కృష్ణ యాదవ్. కైరం కొండ వెంకటేష్. పడిగేలా ప్రదీప్. కొత్త నర్సింహా స్వామి. దిద్దికడి నర్సింగ్ రావు. రచ్చమల్ల రమేష్.బాలేశ్వర్.గోవర్ధన చారి తదితరులు పాల్గున్నారు

# అమృత్ నగర్ తండా వాసులకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలి కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 16 :

కూకట్పల్లి పరిధిలో అమృనగర్ తండా నివాసితులకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని అమృ నగర్ తండా వాసుల తో కలిసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అనంతరం మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 130 కుటుంబాలు అమృనగర్ తండాలో నివసిస్తున్న నివాసతులకు 130 మంది నివాసతులకు గాను 65 మందికి బిఆర్ఎస్ ప్రభుత్వం లక్కీ డిప్ ద్వారా వారికి డబల్ బెడ్ రూమ్ కేటాయించడం జరిగింది అనంతరం నూతన ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్లు కేటాయించకపోవడంతో ఇక్కడ ఉన్న మిగతా నివాసితులు నాలా పక్కకు ఉండడంవల్ల నాలాలో ప్రవహించే కెమికల్ వల్ల శ్వాసకోస ఇబ్బందులు టీబీ అలాంటి వ్యాధులు వచ్చి ప్రాణాలను సైతం కోల్పోతున్నారని మానవతా దృక్పథంతో వారికి కైతలపూర్ లో ఉన్న డబల్ బెడ్రూంలలో వారి కేటాయించాలని కమిషనర్ కి సమస్యను వివరించడం జరిగిందని అనంతరం కమిషనర్ కూడా మా వినతులు విన్నాక అతి త్వరలో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వారికి డబల్ బెడ్ రూమ్ త్వరలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అమృత్ నగర్ తండా నాయకులు గౌడ నాయక్, మోత్య నాయక్,పీటర్ నాయక్,గంసు భాయ్,పార్వతమ్మ,తదితరులు పాల్గున్నారు

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కలిసిన కుతాడి సురేష్



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్ భువనగిరి:-

ఈ నెల 12వ తేదీన ఎరుకల నాంచారమ్మ జాతర మరియు కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వచ్చిన సందర్భంగా గురువారం రోజున వారి నివాసానికి వెళ్ళి కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుతాడి సురేష్.

# లక్ష్మీ విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేష్ రావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 16**

కూకట్పల్లి పరిధిలో ఫిరోజ్ గూడ నవజీవన్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి సహిత ఉమ మహేశ్వర స్వామి వార్ల దేవాలయము నందు నూతన లక్ష్మీ విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ఈ పుణ్యకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రాజేశ్వరరావు ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలోని సానుకూలతను పెంపొందిస్తాయి. దేవాలయాల అభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని" అని వారు అన్నారు.



ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి,బాలానగర్ బీజేపీ సీనియర్ నాయకులు రమేష్,శ్రీశైలం,శివరంజని, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్నభద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన త్రాగునీటి ఫ్రిజ్జులు.




**మండుతున్న ఎండలు పనిచేయని త్రాగునీటి ఫ్రిజ్జులు.**

**జన సముద్రం న్యూస్ మే 16 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

ఎండలు మండుతున్న వేళ భద్రాచలం వచ్చే భక్తులకు ఎంతగానో ఉపయోగపడ తాయని భద్రాచలం గ్రామపంచాయతీ వారు ఏర్పాటుచేసిన చల్లటి త్రాగు నీటిని అందించే ఫ్రిజ్జులు నిరుపయోగంగా పడి ఉన్నాయి.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దివ్య క్షేత్రం భద్రాద్రికి వచ్చే యాత్రికులకు మంచినీటి సౌకర్యం కల్పించి భక్తుల దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.16)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు దేవరుప్పుల శ్రీధర్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ,నాయకులు పల్లా భాస్కర్ రెడ్డి,పొట్ట నవీన్,బయ్య సంతోష్ గౌడ్ మరియు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు..



# పలుశుభకార్యాలలో పాల్గొన్న టిఆర్ఎస్ క్యామ మల్లేష్..





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని పలు శుభాకార్యలకు హాజరై ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ ,అక్కల పురుషోత్తం రెడ్డి గారి కూతురు రిత్విక రెడ్డి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం,జిట్టరాజశేఖర్ రెడ్డిమనవడురుద్వెద్ మొదటి పుట్టిన ముద్దం వీర స్వామి గారి కుమారుడు అభిషేక్ మమత ల ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అటవీ భూములను రక్షించడంలో నిర్లక్ష్యం జన్నారం ఎఫ్ బి ఒ శ్రీనివాస్ సస్పెండ్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే.16:**

జన్నారం ఎఫ్ బి ఒ శ్రీనివాస్ను సస్పెండ్ చేసినట్టు గురువారం జన్నారం డిప్యూటీ రేంజర్ తిరుపతికి మెమో జారీ చేసినట్లు, కవ్వాల్ టైగర్ రిజర్వ్ సి ఎఫ్ మంచిర్యాల ఎఫ్ డి పి టి శాంతారావు తెలిపారు. జన్నారం అటవీ రేంజ్ కొత్తూరు పల్లె సమీపంలోని రిజర్వ్ అటవీ ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉన్న 22 మంది గిరిజనుల గుడిసెలను అటవీ అధికారులు దాడి చేసి తొలగించారు. అటవి భూములను సంరక్షించడంలో నిర్లక్ష్యం వహించాలన్నారు.

# ప్రపంచ సుందరిమణులు యాదాద్రి పుణ్యక్షేత్రం దర్శించుకుని

**- యాదాద్రి గర్భ గుడి గోపురం అఖండ దీపం మండపాన్ని శతకోపంతో ఆశీర్వాదం..**
**- గోపురం వద్ద కోలాటాలతో సాంస్కృతిక భజన క్లాసిక్ సాంప్రదాయంతో స్వాగతం పలికిన**

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

ప్రపంచ సుందరిమణుల పర్యటన ముందుగా సుందరిమణులు యాదాద్రి భువనగిరి జిల్లా కు సాయంత్రం 5 గంటలకు చేరుకొని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారిఆలయాన్నిసందర్శించనున్నారు .సాయంత్రం ఐదు గంటలకు అతిథి గృహం నుండి బయలుదేరి అఖండ దీప మండపాన్ని చేరుకుంటారు. ముందుగా ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమం లో పాల్గొంటారు.

5:20 నిమిషంలకు తూర్పు గోపురం వద్దకు కోలాట బృందంతో చేరుకుంటారు.

సాంప్రదాయ భజనలతో క్లాసికల్ బృందాలతో స్వాగతం కార్యక్రమాలు ఉంటాయి దక్షిణ తూర్పు కార్నర్లో టర్నింగ్ పాయింట్ వద్ద ఫోటోషూట్ కార్యక్రమం ఉంటుంది. 5 గంటల 40 నిమిషములకు తూర్పు మహారాజ గోపురం వద్ద నుండి స్వాగత కార్యక్రమం ఉంటుందన్నారు త్రీతల గోపురం ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం



గర్భాలయం వరకు ఉంటుందన్నారు 5.50 గంటల నుండి 6 గంటల వరకు గర్భాలయంలో స్వామి వారి దర్శనంతోపాటు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆరు గంటల నుండి 6 10 గంటల వరకు ఆలయ పూజారులతో ఆశీర్వచనం కార్యక్రమం ఉంటుందని అనంతరం తీర్థప్రసాదాలు అందజేస్తారని తెలిపారు ఈ సందర్భంగా మేమెంటో లతో సన్మానించడం జరుగుతుందన్నారు. 6.10 గంటల నుండి 6.25 గంటల వరకు దేవాలయ ప్రాంగణంలో శిల్ప కళల పై ఫోటోలు దిగే కార్యక్రమం ఉంటుందన్నారు.

తదనంతరం అతిథి గృహానికి చేరుకుంటారని వారికి టీ స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# శాతవాహన వర్శిటీలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ అనుమతి:బిజెపి శ్రేణుల హర్షం

**-ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం**
**-న్యాయ కళాశాల మంజూరులో బండి సంజయ్ ఎనలేని కృషి**
**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం**



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ మే 16:**

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి మంజూరైన నేపథ్యంలో, కరీంనగర్ బిజెపి శ్రేణులు గురువారం యూనివర్సిటీ ప్రాంగణంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, లా కళాశాల మంజూరులో బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారని అన్నారు. శాతవాహన వర్శిటీకి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి లభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, మోదీ, అర్జున్ రామ్ మేఘ్వాల్, బండి సంజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ విద్యా సంవత్సరంలో నుంచే ఎల్.ఎల్.బీ అడ్మిషన్లు**

ఎల్.ఎల్.బీ కోర్సుకు 120 మంది విద్యార్థులు (రెండు సెక్షన్లు) ఈ విద్యా సంవత్సరం (2025%-%26) నుండి అడ్మిషన్లు పొందనున్నారని తెలిపారు. ఇది న్యాయ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు.వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ లా కళాశాల మంజూరు కోసం బండి సంజయ్ కుమార్ ను వ్యక్తిగతంగా కోరగా, ఆయన గత నెలలో మాజీ మేయర్ వై.సునీల్ రావుతో కలిసి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ను న్యూఢిల్లీలో కలిసిన విషయం గుర్తుచేశారు. బండి సంజయ్ వినతిపత్రం సమర్పించడంతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వర్చువల్ తనిఖీ చేసి అనుమతిని మంజూరు చేసింది.

**కేంద్ర స్థాయిలో నిబద్ధతతో కృషి చేసిన బండి సంజయ్**

బండి సంజయ్ పట్టుదలతో లా కళాశాల స్థాపనకు కృషి చేశారని, అర్జున్ రామ్ మేఘ్వాల్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. 2025%-%26 విద్యా సంవత్సరం నుండి లా కళాశాలలో తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.

**వైస్ ఛాన్సలర్‌కు శుభాకాంక్షలు**

కార్యక్రమం అనంతరం బిజెపి శ్రేణులు శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో వై. సునీల్ రావు మాజీ మేయర్, గుగ్గిల్లపు రమేష్ మాజీ డిప్యూటీ మేయర్,కన్నబోయిన ఓదెలు సీనియర్ నాయకుడు,వెంకట్రామిరెడ్డి, చంద్రమౌళి,లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్,బోయిన కిరణ్ సింగ్ లీగల్ సెల్ బాధ్యులు,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్,సందూరి భూమిరెడ్డి,బండారి శ్రీనివాస్,చంద్రపాటి కిరణ్ కుమార్,తిరునహరి ప్రవీణ్‌కుమార్,పుల్లా ఆంజనేయులు,ఎస్. దత్తాత్రేయ, కొట్టే వంశీకృష్ణ,చంద్ర ప్రకాష్ రెడ్డి,ఆనంద భాస్కర్ జిల్లాఉపాధ్యక్షుడు,సాయినిమల్లేశంజిల్లా ఉపాధ్యక్షుడు, చొప్పరి జయశ్రీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, దండు కొమురయ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,నాంపల్లి శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్,జాడి బాల్ రెడ్డి,నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్,పొన్నాల రాము,అడిచర్ల రాజు,మామిడి చైతన్య,బండారి గాయత్రి దేవి, మల్లేశం,వాసు,ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అట్టహాసంగా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**- పదిలో సాదించిన ఫలితాలే నిదర్శనం**
**- RBOL ఎండీ సరళా శ్రీనివాస్ రెడ్డి**
**- చైతన్య లో అనాథ విద్యార్తులకు ఉచిత విద్య**

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే16)**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపరమైన నైపుణ్యాలు దాగి ఉన్నాయని ఇందుకు పదవ తరగతిలో విద్యార్థులుసాదించిన ఫలితాలే నిదర్శనమని తాండూర్ RBOL ఎండీ బయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారంతాండూరుఆర్యవైశ్య కల్యాణ మంటపంలో హిందూ ధార్మిక పరిషత్,చైతన్య జూనియర్ కళాశాల,ప్రవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో పదవ తారగతిలో ర్యాంకులు,ఉత్తమ పలితాలు సాదించిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సరళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు తాండూర్ లోని ప్రైవేట్ పాఠశాలల కృషితో స్థానిక పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ పలితాలు వస్తున్నాయని అన్నారు.




జిల్లాలో మొదటి 3 టాప్ ర్యాంక్ లు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్ఈఓ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతు ఉపాధ్యాయులు,తల్లితండ్రులప్రోత్సాహంతోవిద్యార్తు లు ఉన్నతంగ ఎధగాలని ఆకాంక్షించారు.

అధేవిదంగాచైతన్యజూనియర్‌కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి మాట్లాడాడు పధవ తరగతిలో ర్యాంక్ లతోపా టు ఉత్తమ పలితాలు సాదించిన విద్యార్థులని అభినందించారు.

తల్లిదండ్రులు లేని పదవ తరగతిలో ఉత్తమ పలితాలు సాదించిన విద్యార్థులకు తమ కాలేజీలో ఉచ్చిత విద్యని అందిచడం జరుగుతుంది అన్నారు.పేద విద్యార్థులకు ఫీజులలో రాయితి కల్పించడం జరుగుతాందని ప్రచురించారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ కో కన్వీనర్ లు నరేందర్,వేణుగోపాల్ రెడ్డి, ట్రస్టీలు ఓం ప్రకాష్ సోమాని,పటేల్ విజయ్ కుమార్, ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు రవీంధర్ రెడ్డి, మోహన్ గౌడ్, చైతన్య కళాశాల డైరెక్టర్ నిర్మల రెడ్డి,సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

# గంగారం ఎమ్మార్ పీయస్ అధ్యక్షులు &రిపోర్టర్ పై దాడికి యత్నించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్

**- ఎమ్మార్ పియస్ గంగారం మండల మాజీ మండల అధ్యక్షులు యాకయ్య**

**మహబూబాబాద్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మే 16:**

గంగారంమండల అధ్యక్షులు&జనసముద్రం రిపోర్టర్ మెంతినీసురేష్ మాదిగ పై కొమట్లగూడెం గ్రామానికి చెందిన దార చిరంజీవి S/o బుచ్చయ్య.దార విగ్నేష్ S/o చిరంజీవి లు గంగారం కు ఈ మధ్యే వలస వచ్చి రేకుల గుడిసె వేస్కుని ఊరు బయట తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు కాగా ఎమ్మార్ పీయస్ గంగారం మండల వాట్సాప్ గ్రూప్ లో భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీరమరణం పొందిన ఎమ్.డి.ఇంతియాజ్ అనే జవాను ఫోటో ను గ్రూప్ లో సురేష్ పోస్ట్ చేసి భారతీయుల తరుపున నివాళులు అర్పిస్తునాము అనే పోస్టర్ ను గ్రూప్ అడ్మిన్ దార చిరంజీవి. డిలీట్ చేశాడు.మరియు సురేష్ మొబైల్ నెంబర్ ను కూడా గ్రూప్ లో నుండి రిమూవ్ చేయడంతో నేను ఎమ్మార్ పీయస్ మండల అధ్యక్షున్ని నా నంబర్ ఎందుకు రిమూవ్ చేశావని




సురేష్ అడిగితే దార చిరంజీవి దార విఘ్నేష్ లు తమకు ఉన్న అశోక లేలాండ్ ట్రాలీ నం.

Ts 26 T9959 ట్రాలి లో కర్రలు తీస్కొని సురేష్ ఇంటి మీదికి 14/5/2025 సాయంత్రం 7 ప్రాంతంలో వచ్చి సురేష్.మరియు వారి కుటుంబ సభ్యులపైన బూతులు తిడుతూ కర్రలతో సురేష్ గాని ఎవరు అడ్డు వచ్చిన వాళ్ళను చంపుతం ఎన్ని రోజులైన చంపుతం అని అల్టిమేటం ఇస్తున్నాం అంటూ దాడికి దిగితే ప్రాణ భయంతో రూములో తల దాచుకోవడం జరిగింది. ఇట్టి గొడవను స్థానిక ఎస్.సికాలనీవాసులుపెరకా లాలయ్య.కిరణ్.మెంతినీ యాకయ్య.రాణి.వెంకటేష్.పద్మ అందరూ అడ్డుకొని దార చిరంజీవి నీ దార విఘ్నేష్ ను దాదాపు 2 గం.లు శ్రమించి అక్కడ నుండి పంపించడం జరిగింది.వెంటనే స్థానిక గంగారం పోలీసు స్టేషన్ లో 14 /5/2025 రాత్రి 9 గం.లకు కొతగుడ వెల్లి కర్రలతో సురేష్ ఇంటి మీదికి రాత్రి సమయంలో వచ్చి దాడికి యత్నించి హత్యాయత్నం చేయబోయిన చిరంజీవి విఘ్నేష్ ల మీద రౌడి షీట్ హత్యాయత్నం కేసు లు నమోదు చేయాలని స్తానిక గంగారం ఎస్సై రవికుమార్ కు కంప్లాంట్ చేయడం జరిగింది కేసు పూర్వ పరాలు పరిశీలించి కేసు నమోదు చేస్తామని చెప్పడం జరిగింది. ఇట్టి భౌతికమైన దాడులకు పాల్పడితే ఊరుకునేదిలేదని దాడిని గంగారం ఎమ్మార్ పీయస్ మండల కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు మెంతినీ యాకయ్య ప్రధానకార్యదర్శి పేరక లాలయ్య కోశాధికారి కిరణ్ ఉపాధ్యక్షులు మెంతినీ వెంకటేష్ సభ్యులు రామస్వామి ప్రసాద్ పద్మ.రాణి ఇంక మరి కొందరు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు ఇలాంటి వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

# యువనాయకుడి వివాహానికి హాజరైన బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి వధూవరులని ఆశీర్వదించిన లిఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ మే (16)**

పెద్దేముల్ గ్రామానికి చెందిన యువనాయకుడు కోడి బాల్‌రాజ్-అక్షర వివాహ వేడుకలు తాండూర్ లోని ఎఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగాయి.

నూతన వధూవరులని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి వారితో పాటు

ఎఫ్ఎస్సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, చందు ముదిరాజ్,పరియాధ రవికిరణ్,అనిల్, నర్సిములు,ధర్మిధీ వెంకటయ్య,రాములు,రామ్‌దాస్ తధితరులు పాల్గొన్నారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మత్స్య కారుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

**- ఉచిత చేపపిల్లల కోసం సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలి**
**- సహజంగా మరణించిన మత్యకారులకు 10 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలి**
**- ఇందిర పార్క్ వద్ద మత్స్యకారుల జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా మహా ధర్నాలో రాష్ట్ర నాయకులు**




**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి ఉచిత చేప పిల్లల పేరుతో భారీగా అవినీతి జరుగుతుందని, ఉచిత చేప పిల్లల కోసం కేటాయించే బడ్జెట్లో 20 శాతం కూడా మత్స్యకారుల సహకార సంఘాలకు అందడం లేదని, ఈ ఏడాది 2025 - 26 సంవత్సరంలో మత్స్యకారుల కోసం కేటాయించే బడ్జెట్ 100 శాతం ఉపయోగపడే విధంగా ఉచిత చేప పిల్లల కోసం కేటాయించే నగదును మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ఇంద్రపార్క్ వద్ద జరిగిన మత్స్యకారుల మహా ధర్నాలో సంఘం జాతీయ కార్యదర్శి, లెల్లెల బాలకృష్ణ, పిట్టల రవీందర్ మాజీ రాష్ట్ర చైర్మన్ తెలంగాణ మత్స్య సహకార సంఘాల సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,
తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిర పార్క్ వద్ద మత్స్యకారుల జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా మత్స్యకారుల మహా ధర్నా రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా లెల్లెల బాలకృష్ణ, జాతీయ కార్యదర్శి పిట్టల రవీందర్ మత్స్య శాఖ పేడరేషన్ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి ఒక్క పైసా ఉచిత చేప పిల్లలకు కేటాయించలేదని కేటాయించిన డబ్బులు కూడా బ్రోకర్లకు అవినీతి అధికారుల కమిషన్లకు ఉపయోగపడే విధంగా మత్స్య సహకార సంఘాలకు ఉచిత చేప పిల్లల పేరుతో టెండర్ల ద్వారా 80 శాతం దళారీలు అవినీతి అధికారులు దోచుకునే విధంగా ప్రభుత్వం అమలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ఏడాది కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సొసైటీ జలవనరులకు సరిపడేంత ఉచిత చేప పిల్లల కోసం సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూటీవో ఒప్పందాల్లో భాగంగా డీజిల్, ఆయిల్, పెట్రోల్ కిరోసిన్, నిత్యవసర సరుకుల సబ్సిడీ స్కీంను ఎత్తివేయొద్దు. దేశవ్యాప్తంగామత్యపరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి తగిన విధంగా నిధులు కేటాయించాలి. నేరుగా మత్స్యకారులకు అందేవిధంగా ఖర్చు చేయాలి. రక్షణ చట్టాలు చేయాలి. మత్స్య సొసైటీలోని సభ్యులందరికీ పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ఎలాంటిషరతులు లేకుండా అందించాలి. సహజంగా మరణించిన మత్యకారులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియో చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం నాబార్డు, ఇతర శాఖల ద్వారా మత్సకారులకు ఇచ్చే రుణాల్ని పునఃరుద్ధరించి, మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయాలి.
రాష్ట్రంలోఎండిపోయన చెరువులు కుంటలకు లీజులు రద్దు చేయాలి, ప్రభుత్వం బోర్లు వేయించి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని, ఉపాది హామి పథకంలో పూడికతీతలు, సర్కార్ కంపచెట్లు కొట్టించాలి గుర్రపు డెక్క అకును ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్సగ్రేషియో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో మత్స్యకారులకు తీవ్రమైన అన్యాయం చేశాయని, దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎకరాల జల వనరులను మత్స్య సంపద ఉత్పత్తికి ఉపయోగించుకోకుండా నిరుపయోగంగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అడవులు కంటోన్మెంట్ ఏరియాలో ఉన్న జల వనరులలో మత్స్యకారులు మత్స్య సంపద పెంచుకోవడానికి అవకాశాలు కల్పించి ఆర్థిక అభివృద్ధి కృషి చేయాలని, మత్స్యకారుల 17 రకాల డిమాండ్స్ పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు. 50 ఎండ్లు నిండిన మత్స్యకారులకు 5 వేల వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, డిమాండ్ చేసారు ఈ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ప్రతీ మత్స్య సొసైటీ నుండి తీర్మానం చేసి నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికే లేఖాలు రాస్తామని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధిచేయాలని,రంగారెడ్డిజిల్లాఇబ్రహీంపట్నంలో ఉన్న ఉత్పత్తి కేంద్రాన్ని అన్యాయంగా మత్స్యశాఖ అధికారుల అతి ఉత్సాహంతో ఎందుకు కుల్చారని ప్రశ్నించారు. వెంటనే 2 కోట్లతో పున: నిర్మాణం చేయాలని లేదంటే భవిష్యత్తులో మత్స్యకారుల ఐక్యం చేసి ఉద్యమం ఉదృతంగా చేస్తమాన్నారు, రాష్ట్రంలో సుమారుగా ప్రాథమిక మత్స్య సహాకర సంఘాల పదవీ కాలం అయిపోయి ఓటల్ లీస్టు ఎలక్షన్ పీజులు కట్టి పంపి నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఎన్నికలు నిర్వహిస్తా లేరని అదే విధంగా జిల్లాలో డి ఎఫ్ సి ఎస్ ఎన్నికలు రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం 12 జిల్లాలు మాత్రమే ఎన్నికలు జరిగాయని మిగితావి అడహాక్ కమిటిలతో చీఫ్ ప్రమోటర్లగా ఉన్నాయని వారితో అధికారులు సమన్వయం కూడా లేదనే వెంటనే ఎన్నికలు నిర్వహించాలని లేదంటే అడహాక్ కమిటిలను యాదావిదిగా కొనసాగించాలన్నారు. ప్రభుత్వం ఎర్పడి 18 నెలలు అవుతున్న ఇప్పటికీ మత్స్యశాఖకుమంత్రినికేటాయించలేదనిమత్స్యకారుల మీద ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పు పద్మ,చనమోని శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గోడుగు వెంకట్, మునిగేల రమేష్,శీలంశ్రీను,తేలు ఇస్తారి, రాష్ట్ర నాయకురాలు గండ్ల అమరావతి, మత్స్యకార మహిళా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ బక్కి బాలమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాని బాసయ్య, మదు, మమిడ్ల జగదీష్, పిట్టల వెంకన్న మేకల అంజనేయులు, సిహెచ్ వెంకన్న జునగరి గణేష్, చంద్రి పుష్ప,నీరటి అనురాధ, కర్రెల్లి నవనీత, బొందిగి నర్సింగరావు, మేకల సురేందర్ బాబు, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి చింతూరు డివిజన్ ఆధ్వర్యంలో ఐటిడిఏ వద్ద రిలే నిరాహార దీక్షలు

**అల్లూరి జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్,తేది16:**
గురువారం,ఐటీడిఏ చింతూరు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి, చింతూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో, ఆదివాసి జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుంజా అనిల్ మరియు చింతూరు డివిజన్ ఛైర్మెన్ జల్లి నరేష్ నేత్రుత్వంలో ...
1).తక్షణమే TAC(ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్)ని ఏర్పాటుచేయాలి.
2).ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టం చేయాలి.
3).మెగా డీఎస్సీ లో ఉన్న ఏజెన్సీ పోస్టులను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలి.
4).ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగాలన్నీ స్థానిక




ఆదివాసీలతోనే భర్తీ చేయాలి. వంటి డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఐటిడిఎ ల వద్ద నిరావధిక రిలే నిరాహార దీక్షలకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, చింతూరు డివిజన్ కమిటీ చింతూరు ఐటిడిఏ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ఏపిఏజెఏసి సెంట్రల్ కమిటీ నాయకులు మడివి నెహ్రూ, ఏ యు ఎస్ పి, రాష్ట్ర నాయకులు పూసం శ్రీను, ఏపీ ఎంహెచ్ ఇఏ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావ్, ఏపిఏయుజెఏసి జిల్లా నాయకులు సోడి నారాయణ, ఏ ఐ ఏ ఇ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కాక రాజు ప్రారంభించగా... కుంజా అనిల్, జల్లి నరేష్, వేటగాని మల్లయ్య, ఉయిక రాంప్రసాద్, బేతి ముత్తయ్య, సరియం రామారావు, పూరి రవి, సున్నం రాజశేఖర్, దారవత్ లావణ్య, బానోత్ రవి, బానోత్ శివ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని

## ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

**అల్లూరి జిల్లా ఇంచార్జి,**
**జనసముద్రం న్యూస్,తేది 16 :**
అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ ఎదురుగా ఈరోజు (టీ.ఏ.సి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని రిలే నిరాహార దీక్షలు ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఆదివాసీ అడ్వకేట్ ఆత్రంనవీన్ముఖ్యఅతిథిగాపాల్గొనిప్రారంభోపన్యాసం చేశారు.
ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్కమిటీసభ్యులు కంగల శ్రీనివాసు మాట్లాడుతూ.. .2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసి ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్(TAC) ఏర్పాటుచేయాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని,జీవో నెంబర్ 3 చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని,వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు మంజూరు చేయాలని,




ఆదివాసీహక్కులు,చట్టాలనుపగడ్బందీగాఅమలుచేయ వాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం సిఎం చంద్రబాబు నాయుడు గారు ఆదివాసీలకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు.
ఈ సందర్భంగా రెండు రోజుల క్రితంగౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఆదివాసీలకు వందశాతం ఉద్యోగాలను ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము అని ప్రకటించడంపై ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ,రంపచోడవరం డివిజన్ తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.
ఈ రిలే నిరాహార దీక్షలకు పోడియం పండు దొర,చవలం శుభ కృష్ణ,పండ పవన్,మడకం ప్రసాద్,కారం రామన్నదొర, కుంజం అగ్గిదొర,కత్తుల ఆదిరెడ్డి,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,మాజీ సర్పంచ్ సోదే వెంకన్న దొర(అబ్బు), సిహెచ్. విద్యాసాగర్,కొమరం కృష్ణ దొర, కారం రంగారావు,కడబాల రాంబాబు,సమర్త కృష్ణ,బొరగం గంగరాజు,శారపు నాగేశ్వరరావు,మిర్తి వాడ వీరారెడ్డి,సంజీవరెడ్డి,కారం చిన్ని కృష్ణ,బలిజ చిన్నారెడ్డిమరియుమొదలైననాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కమ్యూనిస్టు కార్యకర్తలు..

**దామరచర్ల మండలం.మే 16.(జనసముద్రం న్యూస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ ని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కంకణ బద్ధులై కథలాలని ప్రజల సమస్యలను నిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే విధంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సిపిఐ జాతీయ నేత కే నారాయణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు,
తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు స్వతంత్ర సమరయోధురాలు పశ్య కన్నమ్మ సంతాప సభలో సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ,రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు హాజరయ్యారు,ఇట్టి సందర్భంగా సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణను రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావును మండల సిపిఐ సహయ కార్యదర్శి



పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ధీరావత్ శాంత,ధీరావత్ జ్యోతి మర్యాదపూర్వకంగా కలిసారు, అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా తమ వంతు కృషి చేయాలనిజాతీయనేతనారాయణనుఎమ్మెల్యే సాంబ శివరావును కోరారు.

## వెలిగల్లు గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం





**- వెలుగల్లు గ్రామంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి**
**- వెలిగల్లు గ్రామ ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి**
**- పలువురు టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లిన మంత్రివర్యులు**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**గాలివీడు, జనసముద్రంన్యూస్ మే16:**
వెలుగల్లు గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గాలివీడు మండలం,వెలిగల్లుగ్రామంలో విస్తృతంగా పర్యటించారు.
**ఈ సందర్భంగా మంత్రిమండిపల్లిరాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.**
గతంలో అభివృద్ధికి నోచుకోని వెలిగల్లు గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ గ్రామంలో సరైన రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.
ఈ సందర్భంగా వెలిగల్లు గ్రామ ప్రజలు సమర్పించిన అర్జీలను మంత్రివర్యులు అక్కడికక్కడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరిగింది.
అనంతరం పలువురు టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి ఆప్యాయంగా పలకరించారు.

## తమ్మిశెట్టి సుబ్బయ్య ఆహ్వానం మేరకు విందు భోజనానికి హాజరైన మంత్రి



**గాలివీడు, జనసముద్రం న్యూస్ మే 16:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం
గాలివీడు మండలం, వెలిగల్లు గ్రామంలో నివాసముంటున్న తమ్మిశెట్టి సుబ్బయ్య ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లి విందు భోజనంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులకు తమ్మిశెట్టి సుబ్బయ్య పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు వింటూ.... టీ షాప్ లో టి సేవిస్తున్న మంత్రి





**- మంత్రి హొదాలో సాధారణ వ్యక్తిలా టీ కొట్టులో... మంత్రి**
**- ప్రజలతో మమేకమై ఎక్కువ సమయం ప్రజా సమస్యలకే కేటాయించిన మంత్రి**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 16:-**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఉదయం మదనపల్లి మండలం, కర్ణాటక ఆంధ్ర బార్డర్ నందు గల ఒక టీ కొట్టులో ప్రజల కష్టాలు వింటూ... టీ షాప్ లో టి సేవిస్తూ అన్ని వర్గాల ప్రజతో మమేకమయ్యారు.
మంత్రివర్యులు తమ పర్యటనలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ఎక్కువ సమయం పేదలకే కేటాయించి బాధితుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నారు.
మంత్రి సాదాసీదా స్వభావంతో, ఎటువంటి ఆర్భాటం లేకుండా సాధారణ ప్రజల మధ్య కాలం గడపడం, వారి అభిప్రాయాలు వినడం ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. టీ షాప్ లో మంత్రిని చూసిన స్థానికులు ఆశ్చర్యపోయారు. కొందరు ఆయనతో సెల్ఫీలు తీసుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
ఈ సన్నివేశాన్ని చూస్తే మంత్రివర్యులు ఎక్కువగా ప్రజల మధ్య ఉండటం వారి మాటలు వినడం, వారి సమస్యలు నేరుగా తెలుసుకోవడంతో... పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుందూరు జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు



**దామరచర్ల మండలం.మే 16.(జనసముద్రం న్యూస్):**
సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని సాగర్ పట్టణంలోని వారి నివాసంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ మరియు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని మండలంలోని ఇండస్ట్రియల్ మైనింగ్ ఫండ్ కింద అభివృద్ధి పనులను ప్రారంభించే విధంగా కృషి చేయాలని కోరారు.కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మరియు బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సందాల సదానందం,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్,ఘని షాహిద్,జానీపాషా,సంజీవరెడ్డి వున్నారు.

## అధికారులు నియోజక వర్గ సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్,మే 16:.**
గురజాల నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు పేర్కొన్నారు.
స్థానిక మార్కెట్ యార్డు నందు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబులతో కలిసి గురజాల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నియోజక వర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు.
నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు గురజాల,పిడుగురాళ్ల,దాచేపల్లిలోపారిశద్ధ్యనిర్వహణ , గ్రామాల్లో సాగునీరు, తాగు నీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వివాద రహితంగా నిర్వహించాలన్నారు.
కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి, డీఎఫ్వో కృష్ణప్రియ, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిథులు పాల్గొన్నారు

## జర్నలిస్టులు అక్రిడిటేషన్ నిబంధనలపై సబ్ కమిటీ

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16:**
ఆంధ్రప్రదేశ్ లోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల నిబంధనలపై అధ్యయనం చేయడానికి రాష్ట్రప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రబుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేరశారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు పార్థసారథి, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్ లు ఉంటారు.
క్యాబినెట్ సబ్ కమిటీ నియమించడంతో ప్రస్తుతం ఉన్న ప్రెస్ అక్రిడిటేషన్ల గడువు(ఎక్స్ టెన్షన్) పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం జీఓ నెంబరు 38 ద్వారా చిన్న, స్థానిక పత్రికలను పూర్తిగా నిర్వీర్యం చేసేసింది. వర్కింగ్ జర్నలిస్టులకి ప్రెస్ అక్రిడిటేషన్ తీసుకోవడానికి భర్తీచేయలేనన్ని నిబంధనలు పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత చిన్న, స్థానిక పత్రికలకు వెసులు బాటు కల్పించింది. ప్రభుత్వ ప్రకటనలు కూడా విడుదల చేస్తున్నది. జర్నలిస్టు అభ్యర్థనపై ప్రెస్ అక్రిడిటేషన్ రూల్స్ అండ్ రెగ్యులైజేషన్స్ మార్చి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీ




మేరకు అడుగులు వేస్తున్నది. గత క్యాబినెట్ లో చర్చకు వచ్చిన అంశాలకు నేడు కార్యరూపం దాల్చడం విశేషం. అయితే ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిగడుస్తున్నా కొత్త అక్రిడిటేషన్లు రాకపోవడంపై జర్నలిస్టులు కాస్త ఇబ్బంది పడుతున్నారు. అయితే కూటమీ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు కూడా ఇస్తామని చెప్పడం, దానికి ప్రెస్ అక్రిడిటేషన్ నిబంధన కూడా ఉండటంతో అన్నింటినీ ఒకేసారి అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ మొదలు పెట్టినట్టుగా కనిపిస్తున్నది. నూతన అక్రిడిటేషన్ కు సంబంధించిన కొత్త విధివిధానాలు రూపొందించడానికి సమయం పడుతున్నందున మరో మూడు నెలలు అక్రిడిటేషన్ కార్డులు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వారం రోజుల్లో పైప్ లైన్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సదుపాయం అందించాలి.. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.



**దామరచర్ల మండలం.మే 16.(జనసముద్రం న్యూస్):**
మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో త్రాగు నీటి సమస్యపై మిషన్ భగీరథ ఆర్ డబ్ల్యుఎస్ మరియు ఎలక్ట్రికల్ అధికారులతో మరియు సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో కలసి గ్రామస్థుల సమక్షంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించారు,అనంతరం మాట్లాడుతూ గ్రామంలో మరియు పరిసర ప్రాంతాల్లో త్రాగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేక పైప్ లైన్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటిని అందించాలని అధికారులను సూచించారు,అలాగే గ్రామస్థులతో మాట్లాడి కరెంట్ సమస్యల గురించి అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని అన్నారు,గ్రామంలో త్రాగునీటి కోసం పైప్ లైన్స్ మోటార్స్ ఏర్పాటు చేయడంతో పాటు శివాలయం,లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాల పరిసరాలలో మరియు గంగమ్మ తల్లి దేవాలయం పరిసరాలలో పార్కింగ్ కోసం స్థలాన్ని పూర్తిగా మట్టి పోయించి లెవల్ చేయాలని
నిరుపేద కుటుంబానికి వివాహ శుభకార్యాలకు ఉపయోగపడేలా పరిసరాలను శుభ్రం చేసి ఏర్పాటు చేయాలని అంబుజా సిమెంట్స్ యాజమాన్యానికి సూచించారు,ప్రజా పాలనలో ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అదికారులే మీ దగ్గరకు వొస్తారని మేము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని నియోజకవర్గంలో ఎలాంటి సమస్య వచ్చినా ముందుంటామని అన్నారు,నేరుగా శాసనసభ్యులు తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.
ఇట్టికార్యక్రమంలో అధికారులు,గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి రవికి "సేవారత్న" అవార్డు

**- ఆర్.వి ఫౌండేషన్ సేవలకు గుర్తించి అవార్డు ప్రదానం చేసిన,అక్షిత ఫౌండేషన్ మరియు నటరాజ అకాడమీ**
**- ఘనంగా రవీంద్ర భారతిలో నటరాజ్ అకాడమీ 17వ వార్షికోత్సవ వేడుకలు**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.16)**
**జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-**
సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన తుంగతుర్తి రవి"మానవసేవే మాధవసేవ"గా భావించి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని దృఢ సంకల్పంతో ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి ఉచిత వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు,అనాధ పిల్లలకు పుస్తకాలు,బట్టల పంపిణీ,మండువే సేవలో చలివేంద్రాల ఏర్పాటు,వరద బాధితులకు నిత్యవసర సరుకులు,కోవిడ్ సమయంలో నిత్యం అన్నదానం, నిత్యవసర సరుకుల పంపిణీ,యువకులకు క్రీడా పోటీలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు తుంగతుర్తి రవి.తుంగతుర్తి రవి సమాజ సేవలను





గుర్తించి నటరాజ్ అకాడమీ 17వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా తుంగతుర్తి రవిని "సేవా రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించింది.హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన ఆడిటోరియంలో నటరాజ్ అకాడమీ,అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొని తుంగతుర్తి రవిని అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మనకున్న దానిలో నలుగురికి సహాయ పడాలని,మన వంతు సామాజిక బాధ్యతగా వివిధ సేవాకార్యక్రమాలునిర్విరామంగా నిర్వహిస్తున్నామని, తనను సేవా రత్న అవార్డుతో సత్కరించిన నటరాజ అకాడమీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని తుంగతుర్తి రవి అన్నారు.
ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహకులు అక్షిత ఫౌండేషన్ సభ్యులు మరియు నటరాజ్ అకాడమీ సభ్యులు,కళాకారులు,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిఖా వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 15:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణం, అమీర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన నిఖా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా పెళ్లి వారు మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో పలుకులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో రహదారి పనులు వేగవంతం చేస్తాం

**- జూన్ 10 లోపల అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించాలి**
**- ఇల్లు కోల్పోయినటువంటి వారికి ఇప్పటికే పరిహారం - అందించం, అందరి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకు రావచ్చు**
**- సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 16:**
రాయచోటి నుండి చాగలమర్రి జాతీయ రహదారి పనులను వేగవంతం చేయిస్తామని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు గురువారం లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో సభా భవనంలో రహదారి విస్తరణలో ఇల్లు ఇంటి స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో ఉన్న ఇల్లు,ఇంటి పట్టాలు కు సంబంధించి నష్టపరిహాన్ని ప్రభుత్వం ఇప్పటికే అందించిందని అన్నారు. ఇంకా పరిహారం అందరి వారు ఇతర సమస్యలు ఏవన్నా ఉన్న వెంటనే కలెక్టర్కు



విన్నవించుకుని పరిష్కారం చేసుకోవాలన్నారు రేపు నెల 10వ తేదీ లోపు జాతీయ రహదారి విస్తరణలో ఉన్న ఇల్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం రోడ్డు విస్తరణ నియమించిన వరకు తొలగించాలని సూచించారు. అనంతరం లబ్ధిదారుల అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు ఎంపీడీవో ఉషారాణి ఆర్ ఎస్ డీటి హరిప్రసాద్ ఆర్ ఐ రాజేష్ మండల సర్వేయర్ మధన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు

## సుందరగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం.





**చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07వ 10వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై గురువారం కలిశారు.
చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం

**- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...**
**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...**

తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.
ఈ కార్యక్రమంలో గురువులు సోమయ్య,రవీందర్ రెడ్డి,రఘునాథ్,దేవిక,రాజయ్య,కిష్టయ్య,మహేందర్ రెడ్డి,శారద,పూర్వ విద్యార్థులు బొల్లి లలిత, శ్రీమూర్తి సతీష్,గిరబోయినరవీందర్,బుర్రవినోద్ కుమార్, ఎనగందుల సంపత్,శేషం ప్రియాంక,బట్టు శ్రీనివాస్, శ్రీమూర్తిఅరవింద,అనూష,శ్రీతేజ,అనూష,స్వప్న,మానస, తిరుమల,కంది ప్రదీప్,బొమ్మగాని రామకృష్ణ,తులాల వెంకటేష్,కేంశెట్టి అజయ్,జీల రమేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ విద్యార్థులకు ఉపయోగం

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు(మే16)**
చిలమత్తూర్ మండలగ్రంథాలయంలో గ్రంథాలయా అధికారి ఆర్. మల్లికార్జున ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం 15వ రోజుకు చేరుకుంది. గురువారం జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రమణమూర్తి, లెక్చరర్ షానవాజ్ పాల్గొన్నారు.
షానవాజ్ మాట్లాడుతూ
అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.డ్రాయింగ్ మాస్టర్ వేణుగోపాల్ మరియు పలువురు గ్రంథాలయ పాఠకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శిబిరంలో విద్యార్థులచేపుస్తకపఠనంచేయించడం జరిగింది.
అలాగే,వారు నీతి కథలు చెప్పి అలరించారు.ఈ వేసవి



శిక్షణ శిబిరం యొక్క నిర్వహణను చూసి కార్యదర్శి రమా మేడం సంతృప్తి వ్యక్తం చేశారు.
అంతేకాకుండా,విద్యార్థులకు పొడుపు కథలు,క్యారమ్స్, చెస్ మరియు స్నేక్ అండ్ లాడర్ వంటి ఆటలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram